
ఈనాడు
జయశంకర్ భూపాలపల్లి

ఆదివారం 7 జనవరి 2018 16 పేజీలు

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో మంచి వక్తగా మారండి!.. ప్రత్యేక శిక్షణ 16లో ..

తరలివచ్చిన భక్తులు తనివితీరా మొక్కులు 11లో...



తమ్ముడూ.. సమస్యలున్నాయా!

- ముందస్తు ప్రచారం మొదలుపెట్టిన ప్రజాప్రతినిధులు, నేతలు
- గ్రామాల్లో జోరుగా పర్యటనలు
- ఒక్కొక్కరూ ఒక్కో పేరుతో కార్యక్రమం రూపకల్పన

ఈనాడు డిజిటల్, జయశంకర్ భూపాలపల్లి

పార్టీ అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకున్నా.. కార్యకర్తల మద్దతు మెండుగా ఉన్నా.. సీనియారిటీ ఎంతున్నా.. కాకలు తీరిన వారైనా.. ఎన్నికల్లో విజయం సాధించాలంటే మాత్రం అన్నింటి కన్నా ముఖ్యంగా కావాల్సింది ప్రజల దీవెనలే. అందుకు చాలా శ్రమించాల్సిందే. సాధారణ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నా.. అప్పుడే ఓరుగల్లుకు చెందిన నేతలు, ప్రజాప్రతినిధులు పల్లెబాట పడుతున్నారు... పలు రకాల పేర్లతో కార్యక్రమాలు నిర్వహిస్తూ హడావుడి చేస్తున్నారు. జనం మధ్య గడుపుతూ.. వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. ముందస్తుగా మిగతా 2లో...





సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

సాదాసీదాగా!

- మొక్కుబడిగా జడ్పీ సర్వసభ్య సమావేశం
- ఏడు శాఖలపైనే చర్చ
- గొర్రెల పంపిణీలో అవకతవకలపై వాగ్వాదం

ఈనాడు, వరంగల్, జిల్లా పరిషత్, న్యూస్‌టుడే

జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. సభ్యులు లేవనెత్తిన సమస్యలపై అధికారులు పైపై సమాధానాలతో సరిపుచ్చారు. 30కి పైగా ఉన్న శాఖల్లో చర్చకు వచ్చింది కేవలం ఏడంటే ఏడే. శనివారం ఛైర్‌పర్సన్ పద్మ అధ్యక్షతన ప్రారంభమైన సమావేశానికి ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ప్రత్యేకాహ్వానితులుగా హాజరై ప్రసంగించారు. ఈ నెల 1 నుంచి సాగుకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్తు అందిస్తున్న నేపథ్యంలో తొలుత ఆ శాఖపై చర్చ మొదలైంది. అనంతరం పశుసంవర్ధక, మత్స్య, వ్యవసాయశాఖలపై మాట్లాడారు. భోజన విరామం తర్వాత మరో నాలుగు శాఖలపై చర్చించి ముగించారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు: ఇటీవల రైతులకు నిరంతర నాణ్యమైన విద్యుత్తును ఇస్తున్న నేపథ్యంలో తీర్మానం చేసి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటలు ఉచితంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తోందని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. గతంలో విద్యుత్తు సరఫరా కోసం అన్నదాతలు సబ్‌స్టేషన్ల ముట్టడి, ఆందోళనలతో అవస్థలు పడేవారని, ఇప్పుడు ఆ బాధలు తప్పాయన్నారు. గత పాలకులు తెలంగాణ వస్తే విద్యుత్తు ఉండదని చెప్పిన మాటలు నిజం కాదని కేసీఆర్ రుజువు మిగతా 2లో...

హాజరైన ఎమ్మెల్యేలు - 3	ఎంపీలు -2	ఎమ్మెల్సీలు - 1	సభ్యులు - 46	ఎన్ని గంటలు జరిగింది - 4	చర్చించిన శాఖలు - 7

పని చేయకుంటే తప్పుకోండి!

- గుత్తేదారులపై మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్ ప్రశాంత్‌రెడ్డి ఆగ్రహం
- గడువు లోపు పూర్తి చేయాలని ఆదేశం

ఈనాడు డిజిటల్, మహబూబాబాద్ (న్యూస్‌టుడే, మరిపెడ)



ఇంజినీరింగ్ అధికారితో మాట్లాడుతున్న ప్రశాంత్‌రెడ్డి. పక్కన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎంవో కార్యదర్శి స్మితాసబర్వాల్, జనగామ ఇన్‌ఛార్జి కలెక్టర్ అనితా రామచంద్రన్, డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ తదితరులు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టిన మిషన్‌భగీరథ పనుల్లో జరుగుతున్న ఆలస్యంపై ఇంజినీరింగ్ అధికారులపై, గుత్తేదారులపై వైస్ ఛైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం శివారు ఎదళ్లగుట్ట వద్ద సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా మహబూబాబాద్ సెగ్మెంట్‌లో జరుగుతున్న పనుల తీరుపై ప్రశాంత్‌రెడ్డి అడిగారు. దీనికి ఎస్ఈ రాములు మాట్లాడుతూ అబ్బాయిపాలెం నుంచి 1708 ఆవాసాలకు నీరందిస్తామన్నారు. ఈ పనులు బాగానే జరుగుతున్నాయన్నారు. బొడ్డుగొండకు వెళ్లే ప్రధాన పైపులైన్ పనులను రైల్వే క్రాసింగ్ వద్ద, మున్నేరు వాగుపై చేయాల్సి ఉందన్నారు. జనవరి 31 వరకు పూర్తి చేస్తామన్నారు. సంక్రాంతికి మరిపెడ మండలంలోని రక్షిత నీటి ట్యాంకుల్లోకి నీరు సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన పనుల్లో ఆలస్యం అవుతుందన్నారు. వీటిని ఏ ఏజెన్సీ చేస్తుందని వైస్ ఛైర్మన్ అడగడంతో ఎన్‌సీసీ అధికారులు లేచి తామే చేస్తున్నట్లు చెప్పారు. ఎందుకు ఆలస్యం అవుతుందని అడగడంతో పొంతనలేని సమాధానం చెప్పారు. ప్రశాంత్‌రెడ్డి వారిపై మండిపడ్డారు. పనిచేయడానికి మనుషులు సరిపోకపోతే ఎక్కువ మందిని పెట్టుకుని గడువులోపు చేయాలని మిగతా 2లో...

అమ్మా.. బాగేనా! తమ్ముడూ.. సమస్యలున్నాయా!

(మొదటిపేజీ తరువాయి)

ప్రసన్నం చేసుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు.

పల్లె ప్రగతి నిద్ర..: శాసన సభాపతి మధుసూదనాచారి 'పల్లె ప్రగతి నిద్ర' పేరిట కార్యక్రమానికి రూపకల్పన చేసి గ్రామాల్లో నిద్రిస్తున్నారు. గత నెల 27న గణపురం మండల కర్కపల్లి శివారు లక్ష్మారెడ్డి పల్లిలో రాజన్నల వాళ్లతో కలిసి పల్లె నిద్ర చేశారు. స్థానికుల కష్టాలేంటో అడుగుతున్నారు. ఇలా రెండు మూడురోజులకోసారి ఒక ఊరికి వెళ్తున్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి ఏకరవు పెడుతూ ఇంకా ఏం ఇబ్బందులున్నాయో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. గత ఎన్నికల కన్నా ముందూ ఇలాగే చేశారు.

మన ఊరుకు మన గండ్ర రమణన్న..: ఉమ్మడి రాష్ట్రంలో చీఫ్ విప్‌గా పని చేసిన కాంగ్రెస్ నేత గండ్ర వెంకటరమణారెడ్డి 'మన ఊరుకు మన గండ్ర రమణన్న' పేరుతో భూపాలపల్లి నియోజకవర్గంలో తిరుగుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆరా తీస్తున్నారు. ములుగు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఇటీవల నియోజకర్గంలో పాద యాత్ర చేసి తన ఉనికి చాటుకునే ప్రయత్నం చేశారు. మంగపేట, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

పల్లె ప్రగతి..: పెద్ది సుదర్శన్ రెడ్డి గత ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తర్వాత సీఎం..పౌరసరఫరాల సంస్థ రాష్ట్ర ఛైర్మన్ పదవిని కట్టబెట్టారు. ఈసారి ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో గ్రామాల్లోకి వెళ్తున్నారు. 'పల్లె ప్రగతి' పేరుతో తిరుగుతున్నారు. ఉపముఖ్యమంత్రితోపాటు ఇతర నేతలను ఆహ్వానిస్తూ మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.

తండా బాట..: మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ప్రజల మనసులు గెలవడానికి 'తండా బాట' పేరుతో విస్తృతంగా పర్యటిస్తున్నారు. జిల్లాలో తండాలు ఎక్కువగా ఉన్నాయి. అందుకే ఆ పేరుతోనే ముందుకెళ్తున్నారు. 4న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటున్నారు.

రచ్చబండ..: జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య ఇప్పటికే 'రచ్చబండ' పేరుతో ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేశారు. గత జూన్ నుంచి సెప్టెంబరు వరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సంక్రాంతి తర్వాత 'దళిత కాలనీ బాట' నిర్వహించనున్నారు.

విస్తృత పర్యటన..: పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు కొంత కాలంగా నియోజకవర్గంలోని ప్రతి చిన్న కార్యక్రమానికీ హాజరవుతున్నారు. ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం చేస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ నేత జంగా రాఘవరెడ్డి సైతం కొంత కాలంగా ప్రజలతో మమేకమవుతున్నారు.

మార్కెట్ ధరలు

వరంగల్ మార్కెట్, న్యూస్‌టుడే: మార్కెట్లో శనివారం వివిధ సరకులకు లభించిన గరిష్ఠ, కనిష్ఠ ధరలు (క్వింటాల్‌కు) రూపాయల్లో ఇలా ఉన్నాయి. ధాన్యం విజయమసూరి: 1725-1725, 1010: 1675-1675, 1001: 1540-1540, మక్కలు: 1225-1159, కందులు: 4159-3782, పెసర్లు: 4511-4511, మినుములు: 4725-4725, అలుచందలు తెల్లవి: 4331-4251, నల్లవి: 5004-4875, ఎర్రవి: 4311-4311, పత్తి: 5000-4700.

కేసముద్రం: సాంబమసూరి(కొ) 1989-1689, ఆర్‌ఎన్‌ఆర్ 2077-1650, హెచ్‌ఎంటీ 1888-1888, పల్లికాయ 3721-3651, కందులు 4111-4111, బొబ్బెర్లు 4887-4875, పత్తి 5009-3300.

సాదాసీదాగా!



వాగ్వాదానికి దిగుతున్న ఎంపీ సీతారాంనాయక్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వెంకటేశ్వర్లు

(మొదటిపేజీ తరువాయి)

చేశారన్నారు. కర్షకులు ఆటోమెటిక్ స్టార్టర్లు వాడుతున్నారని దీని వల్ల భూగర్భజలాలు అడుగు అంటుతాయని అన్నారు. వాటిని తొలగించి అవసరం ఉన్నప్పుడు నీటిని తీసుకునే విధంగా ఉండాలన్నారు. ఈ అంశంపై అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పంటలకు ప్రకటించిన గిట్టుబాటు ధర మార్కెట్‌లో లభించని సమయంలో అదే ధరను రైతులకు చెల్లించి సర్కారే కొనుగోలు చేస్తుందని కేసీఆర్ ప్రకటించడం హర్షణీయమన్నారు.

విద్యుత్తు శాఖపై చర్చ జరుగుతున్నప్పుడు జడ్పీటీసీ సభ్యులు అనేక సమస్యలను లేవనెత్తారు. మధ్యస్తంభాలు లేక తీగలు కిందకు వేలాడుతున్నాయని, ఈ కారణంగా ఎంతో మంది మృత్యువాత పడ్డారని అన్నారు. చాలా గ్రామాల్లో ఎల్‌టీ, 32 కేవీ విద్యుత్తు లైన్లు ఇళ్లపై నుంచి ప్రమాదకరంగా వెళ్తున్నాయని, అధికారులు సరిచేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి స్పందిస్తూ వదులుగా ఉన్న తీగలు మొత్తం అయిదు జిల్లాల్లో ఎన్ని ఉన్నాయో అంచనా వేసి పదిరోజుల్లో తనకు నివేదిక ఇవ్వాలని, సీఎండీ ప్రభాకర్‌రావుతో మాట్లాడి తగిన బడ్జెట్టు మంజూరు చేసి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో తగినంత మంది సిబ్బంది లేక స్థానికులైన అన్‌మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్‌తో పనులు చేయిస్తున్నారని, దీని వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారని, పలువురు మృత్యువాత పడ్డారని, ఇలాంటివి అరికట్టాలని ఎస్‌ఈలను కడియం ఆదేశించారు. విద్యుత్తు శాఖలో పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. ఎంపీలు సీతారాంనాయక్, పసునూరి దయాకర్, విప్ వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు దయాకర్‌రావు, శంకర్‌నాయక్, ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వెంకటేశ్వర్లు , ఆత్మకూరు జడ్పీటీసీ సభ్యుడు సంజీవరెడ్డి మాట్లాడారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దయాకర్‌రావు, ఎంపీ దయాకర్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎంపీ సీతారాంనాయక్

ఎంపీ.. జడ్పీటీసీ సభ్యుడి మధ్య వాగ్వాదం

పశు సంవర్ధక శాఖపై చర్చ జరుగుతున్న సమయంలో.. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం నుంచి గొర్రెలను తీసుకొని వచ్చి లబ్ధిదారులకు ఇచ్చి.. రీసైక్లింగ్ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సభ్యులు అన్నారు. ఎంపీ సీతారాంనాయక్ లేచి అలాంటి సంఘటనలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లాలని అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వెంకటేశ్వర్లు, ఎంపీ సీతారాంనాయక్ మధ్య వాగ్వాదం జరిగింది. గొర్రెల పథకం ప్రారంభించిన తరువాత డిమాండ్ బాగా ఉందని అందుకు తగ్గట్టుగా సరఫరా లేదని ఖనాపురం ఎంపీపీ రవీందర్‌రావు చెప్పారు. గొర్రెలను తిరిగి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే క్రిమినల్ కేసులను నమోదు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. మార్చి 31 వరకు అర్హులైన లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేయాలని సూచించారు. అర్బన్ జిల్లా కలెక్టర్ అమ్రపాలి మాట్లాడుతూ గొర్రెల రవాణా సమయంలో బీమా చేయించాలన్నారు. రవాణా జరిగిన సమయంలో మరణిస్తే వాటికి సంబంధించిన ఫొటోలను తప్పకుండా తీయాలని సూచించారు. మత్స్యశాఖ ద్వారా వివిధ చెరువులలో విడుదల చేసిన చేప పిల్లలపై అధికారులు వివరించారు.

సబ్సిడీతో ఎరువులు

వ్యవసాయ శాఖపై చర్చ జరుగుతున్న సమయంలో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి మాట్లాడుతూ గతంలో కంటే రైతులు ఇప్పుడు సంతోషంగా ఉన్నారన్నారు. వారికి నాలుగు దశలలో రుణమాఫీ జరిగిందన్నారు. సబ్సిడీ ద్వారా రుణాలు ఇస్తున్నారన్నారు. అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను సబ్సిడీపై సరఫరా చేస్తున్నారన్నారు.

నేను కూలీనే!

ఆత్మకూరు జడ్పీటీసీ సభ్యుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ... గ్రామాల్లో రైతు సమన్వయ కమిటీల్లోని రైతులకు యూరియా, డీపీఏ అంటే తెలియదని, అందులో అన్నదాతలు లేరని ఆరోపించారు. దీనికి కడియం శ్రీహరి స్పందిస్తూ భూములు ఉన్నవారికే రైతు సమన్వయ కమిటీల్లో చోటు కల్పించామని, ఎవరైనా అనర్హులు ఉంటే తమకు చెప్పాలని అన్నారు. వ్యవసాయం చేయకపోయినా రైతులకన్నా ఎక్కువ విషయాలు తెలుసునని, తాను కూలీగా పనిచేశానని ముక్తాయించారు.

విరామం తరువాత

భోజన విరామం అయ్యాక ఉప ముఖ్యమంత్రి అధికారిక కార్యక్రమంలో పాల్గొనేందుకు మహబూబాబాద్ వెళ్లారు. జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైద్యం, విద్య, ఆర్ అండ్‌బీ శాఖలపై చర్చించారు. గ్రామాలలో వైద్యాధికారులు సరిగ్గా ఉండడం లేదని అధికారుల దృష్టికి తీసుకొని వచ్చారు. దీనిపై చర్యలు తీసుకుంటామని వైద్యశాఖ అధికారులు హామీ ఇచ్చారు. విద్య, ఆర్ అండ్‌బీశాఖలపై నామమాత్ర చర్చ జరిగింది. అనంతరం సభను వాయిదా వేస్తున్నట్లు పద్మ ప్రకటించారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 17.90 కోట్ల పనులకు తీర్మానం చేసి ఆమోదించారు.

మీరు ఎవరు?

సమావేశం జరుగుతున్న సమయంలో ఇద్దరు మహిళలు బయట నుంచి నేరుగా సమావేశ మందిరంలోకి వచ్చారు. వారిని ఉపముఖ్యమంత్రి ఎవరని ప్రశ్నించగా మహిళా సంఘాల ప్రతినిధులు అని చెప్పారు. లోపలికి ఎలా వచ్చారని ప్రశ్నించడంతో అక్కడి నుంచి వెనుదిరిగారు.

సమావేశానికి హాజరైన చల్లా ధర్మారెడ్డి ఒక్క అంశంపై కూడా మాట్లాడలేదు.

వ్యవసాయశాఖపై జేడీఏ ఉషారాణి వేగంగా మాట్లాడుతున్న క్రమంలో కడియం జోక్యం చేసుకొని ఎవరూ తరమడం లేదని అంత తొందరెందుకని, కాస్త నిదానంగా మాట్లాడాలని పేర్కొనడంతో సమావేశ మందిరంలో నవ్వులు విరిశాయి.

కోడ్ ఉన్నప్పటికీ!

వరంగల్ మహానగర పాలకసంస్థ 44వ డివిజన్ ఎన్నికలు ఈనెల 9న జరగనున్నాయి. ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. ఈ సమయంలో జిల్లాపరిషత్ సమావేశం నిర్వహించడం , తీర్మానాలు చేయడం నిబంధనలకు విరుద్ధం. అయినా పట్టించుకోకుండా సమావేశం జరిపి పలు తీర్మానాలు చేశారు. దీనిపై జడ్పీ అధికారులను వివరణ కోరగా.. ఎన్నికల కమిషన్ నుంచి అనుమతి తీసుకున్నామని చెప్పారు. అందుకు సంబంధించిన లేఖ చూపమని అడగ్గా మౌఖిక అనుమతి తీసుకున్నామని అన్నారు. సమావేశంపై ఇంటెలిజెన్స్ విభాగం ఆరా తీసింది.

పని చేయకుంటే తప్పుకోండి!

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. ఇన్‌టెక్‌వెల్‌లో పంప్‌లను త్వరగా అమర్చాలని హెచ్చరించారు. తర్వాత చలివాగు, ఎల్‌ఎండీ, గోదావరి సెగ్మెంట్ల వారీగా జరుగుతున్న పనుల గురించి అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ దాదాపు పనులు పూర్తికావచ్చాయన్నారు. కొన్ని మాత్రమే ఆగాయన్నారు. జనవరి 20 వరకు చేసి నీటిని పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.

గడువులోగా చేస్తారా.. లేదా..: స్టేషన్ ఘన్‌పూర్, వర్ధన్నపేట నియోజకవర్గాల్లోని మండలాలకు నీటిని సరఫరా చేసేందుకు ఎల్‌ఎండీ నుంచి పైపులైన్లు వేస్తున్నారని.. ఈ ప్రక్రియ ఆలస్యమవుతుందని ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. జాతీయ రహదారి , రివర్‌క్రాసింగ్, రైల్వేక్రాసింగ్, బండ రాళ్లతో అడ్డంకులు ఏర్పడడంతో కొన్ని చోట్ల పనులు నిలిచిపోయాయన్నారు. మరింత గడువు ఇవ్వాలని గుత్తేదారు కోరుతున్నట్లు చెప్పారు. ఆగ్రహించిన వైస్ ఛైర్మన్ సదరు గుత్తేదారుతో మాట్లాడుతూ మరింత మంది కూలీలను తీసుకొచ్చి గడువు లోపు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే పలుమార్లు గడువు అడిగారన్నారు. అసలు చేయగలరా..చేయలేరా అంటూ నిలదీశారు. ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్ మాట్లాడుతూ జనవరి 31 వరకు చేయగలరా.. లేదా.. లేకుంటే తప్పుకోవాలని సూచించారు. చీఫ్ ఇంజినీర్ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ మంగపేట, మంథనిలో కొంత సమస్య ఏర్పడిందన్నారు. ఇక్కడ పనులు కాస్త ఆలస్యం కానున్నాయన్నారు. ఇవి 31 వరకు పూర్తి అవుతాయన్నారు. సమావేశంలో రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రెడ్యానాయక్, జనగామ జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అనితారామచంద్రన్, అధికారులు పాల్గొన్నారు.

అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల వధూవరుల ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో అన్ని కులాల అవివాహిత యువతీ యువకుల వివాహసంబంధాల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలను చూసుకోవడం మరింత సులభ తరం అవుతుంది. ఆసక్తిగల యువతీ యువకులు తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఇక్కడ రిజిస్టర్ చేసుకోవడంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవడం కోసం 7వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కింది చిరునామాలో సంప్రదించగలరు.

వేదిక: ఈనాడు ఆఫీస్, బాలసముద్రం స్విమ్మింగ్ పూల్ దగ్గర, హన్మకొండ, వరంగల్ మరిన్ని మిగతా వివరాలకు 8008550132 నెంబర్‌లో సంప్రదించగలరు.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునప్పుడు వధువు /వరుడులకు సంబంధించిన

Biodata, ID Proof(Aadhar Card/ Voter Card/ Driving Licence/Passport) & Photo తప్పక వెంట తీసుకురాగలరు లేదా మా Whatsapp Number : 80085 50132 కు పంపగలరు.

నిరంతర ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరు వారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు.

www.eenadupellipandiri.net

విద్య కాషాయీకరణకు కేంద్రం కుట్రలు

కేరళ మాజీ మంత్రి బినయ్ విశ్వం

ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలు ప్రారంభం



ప్రసంగిస్తున్న బినయ్ విశ్వం

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే : విద్యను కాషాయీకరణ చేయడానికి మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేరళ అటవీ శాఖ మాజీ మంత్రి బినయ్ విశ్వం ఉద్ఘాటించారు. ఈ కుట్రలను వామపక్ష, ప్రగతిశీల విద్యార్థి లోకం తిప్పికొట్టాలని ఉద్బోధించారు. శనివారం వరంగల్ అర్బన్ జిల్లా కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి కార్యవర్గ సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేయూ క్యాంపస్‌లోని భౌతిశాస్త్రం సెమినార్ హాల్లో జరిగిన ప్రారంభ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు సయ్యద్ వలీఉల్లాఖాద్రీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బినయ్ విశ్వం మోదీ తీసుకుంటున్న నిర్ణయాలపై ధ్వజమెత్తారు. విశ్వవిద్యాలయాల్లో మతోన్మాద శక్తులు చొరబడి విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయని పేర్కొన్నారు. భాజపా అధికారంలోకి వచ్చిన తరువాత దళిత, మైనార్టీ వర్గాలపైన దాడులు పెరిగాయని వివరించారు. కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలతో విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్య పేద, మధ్యతరగతి వర్గాలకు దూరమవుతుందని ఆరోపించారు. విశ్వవిద్యాలయాలకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎఫ్‌డీఐల పేరుతో విదేశీ విశ్వవిద్యాలయాలకు రెడ్‌కార్పేట్ వేస్తోందని అన్నారు. విశ్వవిద్యాలయాల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని, అధ్యాపకుల ఖాళీలను భర్తీ చేయాల్సిన అవసరముందన్నారు. విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేపట్టాలని బినయ్ విశ్వం సూచించారు.


హాజరైన విద్యార్థులు

కార్పొరేట్ ఆధీనంలో 80 శాతం విద్య..

సీపీఐ రాష్ట్రనేత టి.శ్రీనివాసరావు ప్రసంగిస్తూ.. నేటికీ 80 శాతం విద్య కార్పొరేట్ శక్తుల ఆధీనంలో ఉందన్నారు. ఉపాధి అధికంగా ఉన్న కోర్సుల నిర్వహణ 90 శాతానికిపైగా ప్రైవేట్ శక్తుల చేతుల్లోనే ఉందని చెప్పారు. పేద, మధ్య తరగతి వర్గాలు ఉపాధి విద్యకు దూరమవుతున్నాయని చెప్పారు. శాస్త్రీయ విద్యావిధానం కోసం విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఆయన జెండా ఆవిష్కరించారు. జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు వలీఉల్లా ఖాద్రీ, విశ్వజిత్‌కుమార్‌లు ప్రసంగిస్తూ.. దేశవ్యాప్తంగా ఉన్నత విద్యారంగం సమస్యలను ఎదుర్కొంటుందని వివరించారు. విద్యారంగ సమస్యలపై చర్చించడం కోసం రెండు రోజుల సమావేశాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వేణు, ఆర్.శివరాకృష్ణ, సుబ్బారావు, రంగన్న, ఉపాధ్యక్షుడు ఎన్.స్టాలిక్‌అశోక్, జాతీయ కార్యవర్గ సభ్యులు, నేతలు రహీమ్‌ఫర్వీన్, నితిన్, విక్కీమహేశ్వరీ, రంజిత్, రాజారాం, భానుప్రసాద్, జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు కె.నరేష్ ద్రావిడ్, జి.నాగార్జున, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో బాలిక మృతి

పినతల్లే హత్య చేసిందని బంధువుల ఆరోపణ


కావేరి (పాతచిత్రం)


విచారణ చేస్తున్న ఏసీపీ సత్యనారాయణ

కమలాపూర్, న్యూస్‌టుడే: కమలాపూర్ మండలంలోని గూడూర్‌కు చెందిన పిల్లల కావేరి (16) అనే బాలిక అనుమానాస్పదస్థితిలో మృతి చెందినట్లు కాజీపేట ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. పినతల్లే గొంతు నులిమి హత్య చేసిందని బంధువులు ఆరోపిస్తున్నారు. ఏసీపీ తెలిపిన ప్రకారం... "గ్రామానికి చెందిన పిల్లల కరుణాకర్, శ్రీదేవి దంపతులకు కావేరి, దీపిక ఇద్దరు కూతుళ్లు. 2009లో శ్రీదేవి మృతి చెందింది. దీంతో కరుణాకర్ హారికను 2011లో రెండో వివాహం చేసుకున్నాడు. వారికి ఒక కొడుకు ఉన్నాడు. కరుణాకర్ అయ్యప్ప మాలధరించి ఐదు రోజుల క్రితం శబరిమల వెళ్లాడు. కమలాపూర్‌లోని ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కావేరి శుక్రవారం రాత్రి యథావిధిగా నిద్రించింది. శనివారం ఉదయానికి మృతి చెంది ఉంది. అనారోగ్యం కారణంగానే మృతి చెందిందని పినతల్లి (కరుణాకర్ రెండో భార్య) అంటుంది. మెడపై ఉన్న గాట్లతో బాలిక మృతిపై పలు అనుమానాలు కలుగుతున్నాయని మృతురాలు అమ్మమ్మ చేరాల భాగ్యలక్ష్మి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం." నిత్యం వేధింపులకు గురి చేసే పినతల్లి హారికే కావేరిని పొట్టన పెట్టుకుందని బంధువులు ఆరోపిస్తున్నారు. వెంటనే పినతల్లిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని బంధువులు డిమాండ్ చేశారు. బాలిక మృతదేహాన్ని చూసి తోటి విద్యార్థులు, బంధువులు రోదించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. బాలిక బంధువులను ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు పరామర్శించి సంతాపం తెలిపారు.

మేదరులను ఎస్టీలో చేర్చాలి

రాష్ట్ర అధ్యక్షురాలు విజయలక్ష్మి


మాట్లాడుతున్న విజయలక్ష్మి

ఎన్జీవోస్‌కాలనీ, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం మేదరులను ఎస్టీలో చేర్చాలని రాష్ట్ర మేదరి (మహేంద్ర) మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, సంగారెడ్డి మున్సిపల్ ఛైర్మన్ బొంగుల విజయలక్ష్మి కోరారు. హన్మకొండ ఎన్జీవోస్‌కాలనీలోని ఓ ప్రైవేట్ వేడుకల మందిరంలో శనివారం తెలంగాణ రాష్ట్ర మేదరి (మహేంద్ర) మహిళా సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం అర్బన్ జిల్లా అధ్యక్షురాలు దీకొండ సరిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా విజయలక్ష్మి, కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీత ఆచార్య కాత్యాయని విద్మహే హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. కనుమరుగవుతున్న మేదరి వృత్తిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సంక్షేమ పథకాలను అందించి ప్రోత్సహించాలన్నారు. సమస్యల సాధనకు మహిళలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆచార్య కాత్యాయని మాట్లాడుతూ.. మేదరి వృత్తిపై ఆధారపడిన మహిళలందరూ ఐక్యమై సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొని వృత్తి పురోభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. జిల్లా అధ్యక్షురాలు దీకొండ సరిత మాట్లాడుతూ.. మహిళలందరూ నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని పురుషులతో సమానంగా అభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమం చివరలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు. అనంతరం సంఘం బాధ్యులు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర మహిళా నేతలు చందా స్వరాజ్యం, చందా మంగ, రాష్ట్రంలోని ఆయా జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తీర్మానాలు

ప్రభుత్వ ఫెడరేషన్ల ద్వారా ఇచ్చే రుణాలు బ్యాంకు అధికారులు పూచీకత్తు లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందించాలి. ప్రభుత్వ భూములలో వెదురును పెంచి ఉచితంగా అందజేయాలి. మేదరులను ఎస్టీలో చేర్చడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.


హాజరైన మహిళలు

హోరాహోరీగా క్రికెట్ పోటీలు

అనంతసాగర్(హసన్‌పర్తి), న్యూస్‌టుడే: వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం అనంతసాగర్ శివారులోని ఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న 16వ ఎస్సార్ ఛాంపియన్స్ క్రికెట్ పోటీలు శనివారం నాలుగో రోజుకు చేరుకున్నాయి. కళాశాలలోని మూడు క్రీడా మైదానాల్లో జరుగుతున్న పోటీల్లో జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. నాలుగో రోజు మ్యాచ్‌ల వివరాలను కళాశాల ఫిజికల్ డైరెక్టర్, 16వ ఎస్సార్ క్రికెట్ టోర్నమెంట్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. సీజేఐటీ కళాశాల(జనగామ), ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం(చెన్నై) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఎస్ఆర్ఎం, కిట్స్ (వరంగల్), కేయూసీఈటీ(వరంగల్) జట్ల మధ్య సాగిన మ్యాచ్‌లో కిట్స్, తిరుమల ఇంజినీరింగ్ కళాశాల(హైదరాబాద్), ఎస్వీసీఈ(తిరుపతి) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో తిరుమల కళాశాల, ఎన్ఐటీ(వరంగల్), కెఎల్ యూనివర్సిటీ(గుంటూరు) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఎన్ఐటీ, కెఎల్ఆర్‌సీఈటీ (పాల్వంచ), గీతాంజలి సీఈటీ (హైదరాబాద్) జట్ల మధ్య సాగిన మ్యాచ్‌లో గీతాంజలి, ఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాల (వరంగల్), కిట్స్(వరంగల్) జట్ల మధ్య జరిగిన పోటీలో ఎస్సార్, ఎస్ఎంవీఐటీ(పుదుచ్చేరి), అరోరా ఎస్‌టీఆర్(హైదరాబాద్) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఎస్ఎంవీఐటీ జట్టు విజయం సాధించింది. హైదరాబాద్‌లోని ఎస్ఆర్ఐటీ కళాశాల మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌ల్లో సీవీఆర్‌సీఈ(హైదరాబాద్), వర్ధమాన్ కళాశాల(హైదరాబాద్) జట్ల మధ్య జరిగిన పోటీలో సీవీఆర్‌సీఈ, ఎస్‌వీఐటీ(సికింద్రాబాద్), శ్రీనిధి ఐటీఎస్(ఘట్‌కేసర్) జట్ల మధ్య సాగిన మ్యాచ్‌లో శ్రీనిధి జట్టు విజేతగా నిలిచింది. గెలుపొందిన జట్లు ఆదివారం క్వార్టర్ ఫైనల్స్‌లో తలపడుతాయని పీడీ శ్రీనివాస్ వెల్లడించారు. ఎస్సార్ కళాశాల మైదానంలో సాగిన మ్యాచ్‌ల్లో క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను సుమతిరెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజశ్రీరెడ్డి, ఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.శ్రీనివాస్ అందజేశారు.


ప్రతిభ చాటిన క్రీడాకారుడికి జ్ఞాపికను అందజేస్తున్న పీడీ శ్రీనివాస్‌గౌడ్

ములుగు

తెరపై ఈనాడు

ఏటూరునాగారం: శ్రీ వెంకటేశ్వరటాకీస్ - **హలో!**

పస్రా: శ్రీమెహర్‌రంగ మహల్ - **MCA (మిడిల్ క్లాస్ అబ్బాయ్)**

ములుగు: తిరుమల కళామందిర్ - **2 కంట్రీస్**

8 నుంచి స్కూలు కాంప్లెక్సు సమావేశాలు

ములుగు, న్యూస్‌టుడే: స్కూలు కాంప్లెక్సు సమావేశాలను ఈ నెల 8న నిర్వహించనున్నట్లు ములుగు ఎంఈవో శ్రీనివాసులు తెలిపారు. 8న మల్లంపల్లి, కాసిందేవిపేట, 9న జంగాలపల్లి, 10న దేవగిరిపట్నం, 11న ములుగులో సమావేశాలు ఉంటాయన్నారు.

29వ రోజుకు చేరిన బిల్టు కార్మికుల దీక్షలు

కమలాపురం(మంగపేట), న్యూస్‌టుడే: బిల్టు కర్మాగారాన్ని పునరుద్ధరించి, పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఐకాస నాయకులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారానికి 29వ రోజుకు చేరాయి. దీక్షలకు బిల్టు ఉద్యోగులు రమణ మూర్తి, చంద్రమౌళి, శ్రీనివాసరెడ్డి, సుధాకర్‌రెడ్డి, భద్రయ్య సంఘీభావం తెలిపారు.

నేడు కర్షకక్రాంతి పథకం ప్రారంభం

అకినేపల్లిమల్లారం(మంగపేట), న్యూస్‌టుడే: మండలంలోని అకినేపల్లి మల్లారంలో ఆదివారం వికాస్ అగ్రిఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్షకక్రాంతి పథకాన్ని ప్రారంభించనున్నట్లు వికాస్ అగ్రిఫౌండేషన్ ఛైర్మన్ నాశిరెడ్డి సాంబశివ రెడ్డి తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా తొలి విడతగా కత్తిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని బండారుగూడెంలోని గిరిజన కుటుంబాలకు యాభై శాతం రాయితీపై సోలార్ లాంతర్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 200 కుటుంబాలకు సౌరదీపాలను రాయితీపై పంపిణీ చేస్తామన్నారు. ఇందుకోసం రూ. 2 లక్షల నిధులు కేటాయించామని పేర్కొన్నారు. అకినేపల్లి మల్లారంలోని వికాస్ అగ్రిఫౌండేషన్ ప్రధాన కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు

ఆనందం ఆవిరవుతోంది..



పోలీసులకు అమలు కాని వారాంతపు సెలవు

భూపాలపల్లి క్రైం, న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల తీరు ప్రశంసనీయం. ప్రజలందరికీ ఎల్లప్పుడు రక్షణ కల్పిస్తూ సేవలందిస్తున్నారు. గతంలో కంటే పోలీసు శాఖలో ఎంతో మార్పు వచ్చింది. అన్ని రంగాలలోని ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువగా శ్రమిస్తున్నారు. 'మీ సేవలను గుర్తిస్తున్నాం. మీ కష్టానికి వారంలో ఒకరోజు సెలవు అవసరం. పోలీసు ఉద్యోగులందరికీ సైతం వారంతపు సెలవు ఇవ్వాలని నిర్ణయించాం' అని ప్రభుత్వం రెండేళ్ల క్రితం ప్రకటించింది. దీంతో పోలీసుల్లో ఎక్కడా లేని సంతోషం కలిగింది. వారి కుటుంబాల్లో ఆనందం వ్యక్తమైంది. ప్రభుత్వ ప్రకటించిన తర్వాత జిల్లాలోని పోలీసుశాఖలో కొద్ది రోజులు మాత్రమే వారంలో ఒక రోజు సెలవును అమలుచేశారు. ప్రస్తుతం అమలు కావడం లేదు. ఇచ్చిన హామీని ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. దీంతో మళ్లీ పోలీసులు గతంలో లాగే విధులు నిర్వర్తిస్తున్నారు.

● ప్రజలకు ఏ ఆపద వచ్చినా ముందుగా సేవలు అందించేది పోలీసులే. శాంతి భద్రతల పరిరక్షణకు పగలనకా.. రాత్రి అనకా సేవలు అందిస్తారు. సభలు, సమావేశాలకు, ప్రముఖుల పర్యటనలకు ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు చేపట్టాల్సి ఉంటుంది. విధి నిర్వహణకే అంకితమవుతున్న తమకు ప్రభుత్వం ఒక రోజు సెలవుతో ఊరట కల్పించి మళ్లీ విస్మరించడం బాధాకరమని సిబ్బంది అంటున్నారు.

సెలవు కోసం నానా ఇబ్బందులు

వ్యక్తిగతంగా సెలవు కావాలన్నా నానా ఇబ్బందులు తప్పడం లేదు. కుటుంబ సమస్యలు తలెత్తినా, బంధువుల ఇళ్లలో పండగలు, ఇతర కార్యక్రమాలకు వెళ్లాలన్నా.. తంటాలు పడాల్సిందే. ఉన్నతాధికారుల నుంచి ఒక్క రోజు సెలవు అనుమతి అడగాలంటే ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నా వేతనాల్లో, సెలవుల్లో తారతమ్యానికి గురికావాల్సి వస్తుందంటున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఒక్క రోజు సెలవుతో కనీసం ఒక్క రోజైనా కుటుంబంతో, బంధువులతో ఉండే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆశ పడ్డ సిబ్బందికి ఆశలు ఆవిరవుతున్నాయి.

సిబ్బంది లేకపోవడమే కారణమా

జిల్లాలో 21 పోలీసుస్టేషన్లు ఉన్నాయి. 800 లకుపైగా పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. ఏఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు ప్రధాన బాధ్యతలో విధులు కొనసాగిస్తున్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లాలో పోలీసు సిబ్బంది సంఖ్య కొంత పెరిగినా జనాభాకు అనుగుణంగా నియామకాలు జరగడం లేదు. కొత్త జిల్లాల ఆవిర్భావం తర్వాత పోలీసుస్టేషన్ల సంఖ్యను విభజించడం వల్ల ఉన్న సిబ్బందినే జిల్లా కేంద్రాలకు, నూతనంగా ఏర్పాటు చేసిన పోలీసు స్టేషన్లలో కేటాయించి శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములను చేస్తున్నారు. దీంతో అవసరం మేరకు తగిన పోలీసు సిబ్బంది లేకపోవడం మూలంగానే ప్రస్తుతం వారంతపు సెలవు అసాధ్యమవుతుందని, నియామకాలు పూర్తయిన సత్వరమే సాధ్యమవుతాయని పోలీసు అధికారులు చెబుతున్నారు.

జయశంకర్ జిల్లా పోలీసు సిబ్బంది వివరాలు

పోలీసు స్టేషన్లు: 21

ఎస్పీ	అడిషనల్ ఎస్పీ	ఏఎస్పీ	డీఎస్పీలు	సీఐలు	ఎస్సైలు	కానిస్టేబుళ్లు	ఏఆర్ సిబ్బంది
1	1	1	3	12	31	618	211

ములుగును జిల్లాగా ప్రకటించాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న భిక్షపతి

బండారుపల్లి(ములుగు రూరల్), న్యూస్‌టుడే: వన దేవతల పేరుతో ములుగును జిల్లాగా ప్రకటించాలని జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజాల భిక్షపతి డిమాండ్ చేశారు. మండలంలోని బండారుపల్లి గ్రామ శివారులోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థులకు జిల్లా సాధన సమితి నాయకులు ములుగు జిల్లా ఆవశ్యకతపై నిర్వహించిన సెమినార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ములుగు జిల్లా ఉద్యమం సమయంలో మాట కూడా మాట్లాడని ఎంపీ సీతారాంనాయక్ మేడారం జాతరపై కపట ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. మేడారం జాతరకు సీఎం కేసీఆర్‌ను తీసుకొచ్చి తల్లుల సాక్షిగా ములుగును జిల్లాగా ప్రకటించేలా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేశ్, దాసు, వాసు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల రాస్తారోకో



జాతీయరహదారిపై రాస్తారోకో చేస్తున్న నాయకులు

గోవిందరావుపేట, న్యూస్‌టుడే: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం గోవిందరావుపేట గ్రామంలోని జాతీయ రహదారిపై ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు ఇరుగు పైడి, జిల్లా నాయకుడు మడిపెల్లి శ్యామ్‌బాబు ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ తెరాస ప్రభుత్వ హయాంలో న్యాయమైన హక్కుల కోసం ఉద్యమించే పరిస్థితే లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం వెంటనే కృష్ణ మాదిగను విడుదల చేయకపోతే ఆందోళన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకన్న, నాని, కర్ణాకర్, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్యాలయం తరలింపు



కొత్త కార్యాలయంలోకి సామగ్రి తరలిస్తున్న దృశ్యం

ఏటూరునాగారం రూరల్, న్యూస్‌టుడే: మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని తాత్కాలికంగా శనివారం తరలించారు. ఇంత వరకు రామన్నగూడెం రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ దగ్గర ఉండేది. ఈ కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో తాళ్ళగడ్డలోని పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజినీర్ కార్యాలయంలోకి మార్చారు. పాత భవనంలో సబ్సిడీ విత్తనాలు, యంత్రాలు ఇతర వ్యవసాయ సంబంధమైన వాటి సంరక్షణ కరవైంది. ఏళ్ల తరబడి శిథిలావస్థలో ఉన్నా నిధులు మంజూరు కావడం లేదు.

పీఆర్టీయూ డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ

మంగపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం వద్ద శనివారం పీఆర్టీయూ డైరీ, క్యాలండర్‌ను తహసీల్దార్ నాగరాజు, ఇన్‌ఛార్జి ఎంఈవో రాజేశ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పీఆర్టీయూ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మీనారాయణ, భద్రయ్య, నాయకులు సుధాకర్‌రావు, నర్సింహులు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మంగపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని గౌరారం వాగులో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. పొద్మూరుకు చెందిన జవంగుల చంద్రశేఖర్ ట్రాక్టర్‌తో శుక్రవారం రాత్రి గౌరారం వాగులో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండటంతో పట్టుకొని రూ. 10 వేలు జరిమానా విధించామని తహసీల్దార్ చెప్పారు.

మాట నిలబెట్టుకోకపోతే దీక్షలకు సిద్ధం

పస్రా,(గోవిందరావుపేట), న్యూస్‌టుడే: దేవాదాయశాఖ అధికారులు తమకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే ఆందోళనలకు సిద్ధమని కేశఖండన, కళ్యాణకట్టల రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు జంపాల రవీందర్ అన్నారు. గోవిందరావుపేట మండలం పస్రాలో శనివారం జంపాల చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన సంఘం డివిజన్ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడారం జాతర తలనీలాల ఆదాయంలో నాయీబ్రాహ్మణులకు 33 శాతం వాటా ఇవ్వాలని కొన్నేళ్లుగా తాము పోరాటం చేస్తున్నప్పటికీ ఎప్పటికప్పుడు సమస్యను దాటవేస్తూ తమకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేయకపోతే వచ్చే బుధవారం నుంచి నిరాహార దీక్షలు చేపడతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో సత్యనారాయణ, యాదగిరి, ప్రభాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

ములుగురూరల్, న్యూస్‌టుడే: ప్రభుత్వ గిరిజన పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని అకడమిక్ కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి సారయ్య అన్నారు. శనివారం ఆయన మండలంలోని పులిగుండం, చింతకుంట గ్రామాల్లోని ప్రభుత్వ గిరిజన ప్రైమరీ పాఠశాలలతో పాటు జగ్గన్నపేట గ్రామంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలల విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని ప్రజలతో సమావేశమై వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపేలా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధికారి వాగ్యా నాయక్ పాల్గొన్నారు.

గ్రామస్థులకు చట్టాలపై అవగాహన

అబ్బాపురం(ములుగు రూరల్), న్యూస్‌టుడే: మండలంలోని అబ్బాపురం గ్రామంలో శనివారం చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ములుగు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కుమారస్వామి, మొబైల్ కోర్టు జడ్జి వెంకటేశ్ ముఖ్య అతిథులుగా హాజరై గ్రామస్థులకు వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చంద్రయ్య, మహేందర్, మానస, సర్పంచి మొగిళి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల పరిశీలన

భూపాలపల్లి, న్యూస్‌టుడే: భూపాలపల్లి పట్టణంలోని సీఆర్‌నగర్‌కాలనీ సమీపంలో ప్రభుత్వ భూములను శనివారం స్థానిక మున్సిపాలిటీ, రెవెన్యూ అధికారులు పరిశీలించారు. జిల్లాలో మాంసం, చికెన్ మార్కెట్ల ఏర్పాటు కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించాలని మున్సిపాలిటీ అధికారులు కోరుతున్నారు. ఈ మేరకు ఇప్పటికే సీఆర్‌నగర్‌కాలనీ ప్రాంతంలో శ్మశాన వాటిక కోసం కేటాయించిన 5 ఎకరాల భూమి వివాదంలో ఉన్నందున నిర్మాణ పనులు నిలిచిపోయాయని, ఎలాంటి వివాదం లేని ప్రభుత్వ భూమిని కేటాయించాలని మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ సంపూర్ణ, వైస్ ఛైర్మన్ గణపతి కోరారు. తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, కమిషనర్ రవీందర్, ఏఈ రవీంద్రనాథ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ములుగు

అనాథ పిల్లల పుట్టిన రోజు

ములుగు, న్యూస్‌టుడే: ములుగులోని లిటిల్‌ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో వర్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం అనాథ పిల్లలకు పుట్టిన రోజు వేడకలు నిర్వహించారు. 25 మంది బాల బాలికలకు ఒకే సారి పుట్టిన రోజు చేశారు. ఈ కార్యక్రమానికి సీఐ సాయి రమణ, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్, మహర్షి కళాశాల ప్రిన్సిపల్ పిచ్చిరెడ్డి, సర్పంచి సాగర్, కోటి, విన్‌సెంట్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం.. మరింత రుచికరం

కాసిందేవిపేటలో ముందస్తు ప్రయోగం

ములుగు రూరల్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం ఇక నుంచి మరింత రుచికరం కానుంది. ప్రతి శనివారం విద్యార్థులకు వెజ్ బిర్యానీ అందించేందకు విద్యాశాఖ కార్యాచరణను రూపొందించింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం తీరును ఇటీవల కేంద్ర బృందం పరిశీలించింది. భోజనం మెనూను మార్చడంతో పాటు పోషకాలుండే రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆ బృందం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ క్రమంలో విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆచార్య ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర బృందం సూచనల ప్రకారంగా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ కమిషనర్ కిషన్‌ను ఆదేశించారు. దీంతో ఆయన మధ్యాన్న భోజన పథకంలో భాగంగా ప్రతి శనివారం విద్యార్థులకు పోషకాలతో కూడిన వెజ్ బిర్యానీ అందించాలని ఈ నెల 4న అన్ని జిల్లాల డీఈవోలకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు మధ్యాహ్న భోజన పథకంలో మార్పులు చేసి నూతనంగా తీసుకున్న ఈ నిర్ణయం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పథకం అమలు ఇలా..

ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రోజూ మధ్యాహ్నం సన్న బియ్యం, వివిధ రకాల కూరలతో కూడిన భోజనాన్ని అందిస్తున్నారు. అదేవిదంగా వారంలో మూడు సార్లు గుడ్డును సైతం ఇస్తున్నారు. ఈ క్రమంలో నూతన మార్గదర్శకాల ప్రకారం ప్రతి శనివారం విద్యార్థులకు వెజ్ బిర్యానీ అందించనున్నారు. ఒకే రకంగా కాకుండా మెనూను రూపొందించారు. జిల్లా విద్యాశాఖ అధికారుల నుంచి ఆదేశాలు రాగానే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వెజ్ బిర్యానీ పథకాన్ని అమలు చేసేందుకు మండల విద్యాశాఖ అధికారులు సిద్ధంగా ఉన్నారు.

కాసిందేవి పేటలో ప్రారంభం

ప్రతి శనివారం విద్యార్థులకు వెజ్ బిర్యానీ అందించాలని ప్రభుత్వం తరఫున విద్యాశాఖ నుంచి ఉన్నత స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ములుగు మండలంలోని కాసిందేవి పేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ అధ్వర్యంలో నిర్వాహకులు పథకం అమలుకు ముందడుగు వేశారు. ఇందులో భాగంగా శనివారం పాఠశాలలోని మొత్తం 66 మంది విద్యార్థులకు వెజ్‌బిర్యానీ అందించారు. నిర్వాహకులు భోజనాన్ని రుచికరంగా తయారు చేశారని, విద్యార్థులు భోజనం తింటూ ఆనందం వ్యక్తం చేశారు.



విద్యార్థులకు వెజ్ బిర్యానీ అందిస్తున్న దృశ్యం

వెజ్ బిర్యానీ భోజనం రుచికరంగా ఉంది

- కొరె రాజ్‌కుమార్, విద్యార్థి



నేను కాసిందేవిపేట ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాను. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు వెజ్ బిర్యానీ అందించాలని తీసుకున్న నిర్ణయం అభినందనీయం. మండల విద్యాశాఖ నుంచి ఆదేశాలు రాకున్నా మా పాఠశాలలో శనివారం వెజ్ బిర్యానీ అందించారు. చాలా రుచికరంగా ఉంది.

ఆదేశాలు రాగానే అమలు చేస్తాం

- శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారి



మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు వెజ్ బిర్యానీ అందించాలనుకోవడం మంచి ఆలోచన. ప్రభుత్వం, విద్యాశాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయిన మాట వాస్తవమే. డీఈవో నుంచి ఆదేశాలు రాగానే ములుగు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వెజ్ బిర్యానీ పథకాన్ని ప్రతి శనివారం అమలు చేస్తాం. నిర్వాహకులకు ముందస్తుగా అవగాహన కల్పిస్తున్నాం.

ఎంపీడీవోగా కృష్ణయ్య

ఏటూరునాగారం, న్యూస్‌టుడే: ఏటూరునాగారం ఎంపీడీవోగా కృష్ణయ్య శనివారం విధుల్లో చేరారు. ఆయన 2013 మే నెలలో ఏటూరునాగారం ఎంపీడీవోగా నియామకం అయ్యారు. 2014 ఎన్నికల్లో నల్గొండ జిల్లా కేంద్రానికి బదిలీ అయ్యారు. ఆ ఎన్నికలు పూర్తైన తర్వాత అదే సంవత్సరం జూన్‌లో ఏటూరునాగారం ఎంపీడీవోగా విధుల్లో చేరారు. ఆ తర్వాత 2016 ఏప్రిల్ డిప్యుటేషన్‌పై పర్వతగిరి ఎంపీడీవోగా వెళ్లారు. ఇంత కాలం అక్కడే పనిచేసినప్పటికీ ఆయన పూర్తికాల పోస్టింగ్ ఏటూరునాగారమే కావడంతో ప్రభుత్వం మళ్లీ ఇక్కడికే పంపించింది. ఈ మేరకు శనివారం కృష్ణయ్య విధుల్లో చేరారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా కార్యాలయ సూపరింటెండెంట్ ప్రవీణ్ విధులు నిర్వర్తించారు.

మృతుడి గుర్తింపు

ఏటూరునాగారం, న్యూస్‌టుడే: ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆకులవారి ఘణపురం పంట పొలాల్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు గణపురం మండలం బస్వరాజుపల్లికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ మేరకు పత్రికల్లో ప్రచురితమైన ఫొటోలను చూసి మృతుడి తండ్రి మొండయ్య, అతని సోదరులు అన్న, తమ్ముడు గుర్తించి స్థానిక పోలీసులను సంప్రదించారు. కొంత కాలంగా దొంగతనాలకు అలవాటు పడి ఇటీవల దొరికాడు. చుట్టు పక్కల వారు, బంధువులు గమనించడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

ఏటూరునాగారం, న్యూస్‌టుడే: దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలను శనివారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని జాతీయ బాలకార్మిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు సర్దార్‌పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శివాలయం ఆలయ ఛైర్మన్ రఘు, ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నయీమొద్దీన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేశ్, నూతి రమేశ్, ప్రభాకర్, షాహనాజ్, అంకూస్ తదితరులు హాజరయ్యారు.

బాక్సింగ్ క్రీడాకారులకు అభినందన

వెంకటాపూర్, న్యూస్‌టుడే: బాక్సింగ్ క్రీడలో జాతీయ స్థాయిలో రాణించి గ్రామీణ ప్రాంతాలకు పేరు తీసుకురావడం అభినందనీయమని ములుగు సబ్‌కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం సబ్ రిజిస్ట్రార్ తస్లీమాతో కలిసి ఆయన జాతీయ స్థాయిలో రాణించిన బాక్సింగ్ క్రీడాకారులకు క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటాపూర్ నుంచి రాణించి జాతీయ స్థాయికి ఎదగడం ఎంతో గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కోచ్ రమేశ్, సీనియర్ బాక్సింగ్ క్రీడాకారులు అనిల్, సామ్యూల్, సురేశ్, కిరణ్, రజిత, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

ఏటూరునాగారం, న్యూస్‌టుడే: విద్యార్థులు వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఏటూరునాగారం తహసీల్దార్ నరేందర్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని పప్కాపురం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలోని మరుగుదొడ్లను, వంటగది నిర్వహణను పరిశీలించారు. కార్యక్రమంలో వీఆర్వో నర్సయ్య, రవి, నీలమ్మ, పుల్లమ్మ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

జాతరకు నిధులు కేటాయించాలి

గుర్రంపేట(వెంకటాపూర్), న్యూస్‌టుడే: మండలంలోని గుర్రంపేట సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతరకు నిధులు కేటాయించాలని తెదేపా జిల్లా కార్యదర్శి జవహర్‌లాల్ డిమాండ్ చేశారు. శనివారం వెంకటాపూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఏడాది వైభవంగా జరిగే గుర్రంపేట మినీ మేడారం జాతరకు ప్రభుత్వం కేవలం రూ. 5లక్షల నిధులు కేటాయించడం సమంజసం కాదన్నారు. కనీసం రూ. 60లక్షల నిధులు కేటాయించి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేకుంటే తెదేపా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో శ్రావణ్, సతీశ్, రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురిపై వరకట్న వేధింపుల కేసు నమోదు

ములుగు, న్యూస్‌టుడే: ములుగు మండల కేంద్రానికి చెందిన ఐదుగురిపై శనివారం వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు రెండో ఎస్సై సూర్యనారాయణ తెలిపారు. ములుగుకు చెందిన రాజకుమారిని 2012లో గోనెల భరత్‌కుమార్‌కు ఇచ్చి వివాహం జరిపించారని , కొంత కాలంగా అదనపు కట్నం కోసం భర్త తో పాటు మామ ప్రభాకర్, అత్త వెంకటరమణ, ఆడబిడ్డలు సరిత, స్వాతి వేధిస్తున్నట్లు చెప్పారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

గురుకులాల్లో చేరాలి

తాడ్వాయి, న్యూస్‌టుడే: ఆశ్రమ పాఠశాలల్లో పదో తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులు ఉన్నత చదువుల కోసం సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాల్లో చేరాలని స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు బొట్ల కార్తీక్ పేర్కొన్నారు. స్థానిక ఆశ్రమ పాఠశాలలో శనివారం ఆయన పదో తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి తర్వాత విద్యార్థులు ప్రైవేటు కళాశాలలకు వెళ్లవద్దన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఏర్పాటుచేసిన సాంఘిక సంక్షేమశాఖ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యతో పాటు జేఈఈ, నీట్, ఎంసెట్, సీఏ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తారన్నారు. కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శులు తిరుపతి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

టీమాస్ గ్రామ కమిటీల నియామకం

బుస్సాపూర్,(గోవిందరావుపేట), న్యూస్‌టుడే: గోవిందరావుపేట మండలంలో టీ మాస్ గ్రామ కమిటీల నియామకం చురుగ్గా జరుగుతోందని జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు పులుగుజ్జు వెంకన్న చెప్పారు. మండలంలోని బుస్సాపూర్, సోమలగడ్డ, రంగాపూర్, లక్నవరం గ్రామాల్లో శనివారం గ్రామ కమిటీలను నియమించామన్నారు. బుస్సాపూర్ అధ్యక్షుడిగా సాంబయ్య, సభ్యులుగా సదయ్య, రజిత, మహేందర్, సోమలగడ్డ అధ్యక్షురాలిగా నాగమణి, స్వరూప, మహేందర్, శ్రీను, లక్నవరం అధ్యక్షుడిగా భిక్షపతి, సభ్యులుగా సాయిబాబు, సౌజన్య, కృష్ణారావు, రంగాపూర్ అధ్యక్షుడిగా శేఖర్, సభ్యుడిగా వెంకన్న నియామకం అయ్యారని చెప్పారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక

భాగిర్థిపేట (రేగొండ), న్యూస్‌టుడే: రేగొండ మండల భాగిర్థిపేటకి చెందిన ప్రియాంక రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వెంకన్న శనివారం తెలిపారు. భూపాలపల్లిలో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ విభాగంలో ప్రియాంక ఉత్తమ ప్రదర్శన కనబర్చడంతో రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆదివారం నుంచి హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆమె పాల్గొంటుందన్నారు. ప్రియాంకను, పీఈటీ సాంబమూర్తిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

కొనసాగుతున్న దీక్షలు

జూకల్లు (చిట్యాల), న్యూస్‌టుడే: మండలంలోని జూకల్లులో తమకు కేటాయించిన ఇళ్ల స్థలాలు తమకే చెందాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారానికి 7వ రోజుకు చేరాయి. జూకల్లుకు చెందిన 130 మందికి గతంలో పట్టాలిచ్చారు. ఇప్పుడు అవే భూముల్లో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలకు సన్నాహాలు చేస్తున్నందున దీక్షలు చేపట్టారు. ఆందోళనకు దిగారు.

మంద కృష్ణ మాదిగను విడుదల చేయాలి

మంగపేట, న్యూస్‌టుడే: మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని మాదిగ విద్యార్థి సమాఖ్య(ఎంఎస్ఎఫ్) ములుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముఖేష్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయమైన పోరాటాలు చేస్తున్న మందకృష్ణ మాదిగను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. అనంతరం ఎంఎస్ఎఫ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మనోజ్ మాదిగ, అధికార ప్రతినిధులుగా అఖిల్, అరవింద్, ప్రధాన కార్యదర్శిగా అనీల్‌కుమార్, మహిళా కమిటీ అధ్యక్షురాలిగా విజయ, అధికార ప్రతినిధులుగా మౌనిక, చందన ప్రచార కార్యదర్శులుగా తరుణ్, వినోద్ ఎన్నికయ్యారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ

జగ్గన్నపేట(ములుగు రూరల్), న్యూస్‌టుడే: జగ్గన్నపేటలో గల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను శనివారం ముఖాముఖి తనిఖీ బృందం సభ్యులు రవీందర్, గోపాల్, సారంగపాణి, బాలు, వీరన్న, సమ్మయ్య సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించడంతో పాటు ఉపాధ్యాయుల విద్యా బోధనను స్వయంగా పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం పాఠశాలను సందర్శించామని, ఇక్కడ ఉపాధ్యాయుల పనితీరుతో పాటు పాఠశాల పరిసరాలు చక్కగా ఉన్నాయని బృందం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఇన్‌ఛార్జి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

THE EENADU CLASSIFIEDS WAY

BIRTHDAY GREETINGS



AUTOMOTIVE

ఖమ్మం, సత్యం ఇంజనీరింగ్ కంపెనీ నందు ప్లైయాష్ బ్రిక్స్ కొరకు పాన్ మిక్సర్, హైడ్రాలిక్ మిషన్స్ మరియు ఇటుకలు కొరకు సంప్ర॥ 9000064433, 9000074433

VEHICLES FOR SALE

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugunafoods.co.in Ph: 7680901127, 040-30923000

Green Honda Offering Exchange cars for Sale @ Reasonable Price, Honda City 2015 Reading 33490 And Honda Demo Cars also available for Sale. Cont: 7799914027

BUSINESS SERVICES

గ్యాస్ సేఫ్టీ డివైజ్ హోల్‌సేల్ ధరలకే అమ్మబడును. 1699/- రూ. మాత్రమే. మార్కెటింగ్ చేయుటకు మండలాల వారీగా ఏజెంట్లు కావలెను. సెల్: 63000 60523.

WANTED DEALERS/AGENTS

Distributors Wanted for Patanjali Products. Respond with Valid Drug License to chak.gadde@otify.in ✆ 040-33462433/ 9294005679.

Wanted Distributors: ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353/ 9849777717.

BUSINESS OFFER

Lotusfast Pvt. Ltd. is recruiting Dist. Franchisees to deliver online E-Commerce Products. Interested candidate can contact us. www.lotusfast.store (or) 90300 03900 & Hyd. Region Z.M. Rajesh. 75695 89469.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

గ్యాస్‌సేఫ్టీ డివైజ్‌ను ప్రమోట్ చేయుటకు ఏరియావైజ్ ఫ్రాంచైసీస్ కావలెను. (MLM లీడర్స్ ప్రాధాన్యత, గ్యాస్ ప్రమాదాలను అరికడ్తూ 20% వరకు గ్యాస్ ఆదా, చేస్తుంది. ✆ 9493470293

2 లక్షల పెట్టుబడితో మీ ఆఫీసు/ఇంటివద్దే కోల్డ్ ప్రెస్డ్ టెక్నాలజీ(మెషినరీ) ద్వారా అన్నిరకాల వంటనూనెలు తయారుచేసి మాకు రెగ్యులర్‌గా సప్లైచేయడానికి స్త్రీ/పురుష జాబ్‌వర్క్ కాంట్రాక్టర్లు/బిజినెస్ అసోసియేట్స్ కావలెను. ఫిక్స్‌డ్ జీతం+ మేకింగ్ ఛార్జెస్ ఇవ్వబడును. సంప్ర: 7993981306/ 9885494846/ 9493967959/ 9493966328.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org

కార్తికేయ ఏజెన్సీస్, ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. RJY., ✆ 94918 55236, 94914 57236.

FOR SALE

Medical Equipment for sale 1) IVF Equipment Complete, 2) 6.5 A.C. Unit, 3) 50 MA X-Ray Plant with table & all Accessories for sale. As an Where in Karimnagar. Cell: 94400 62272, 94400 77955.

Discount Sales Every Day on All Fancy Watches Sri Laxmi Watch Co. Near Old Bus Depo. Gokulnagar, HNK. 9908246820. Sunday Open Shop.

న్యూ లాంచింగ్ ఆఫర్: R.Blue Groups హైదరాబాద్, మంచిర్యాల. తక్కువ పెట్టుబడి, తక్కువ టైంలో ఎక్కువ సంపాదన. 100% Land సెక్యూరిటీ, రిఫరల్ ఇన్‌కం, డైలీ ఇన్‌కం. సంప్రదించండి. సెల్: 83742 57080.

HNK చౌరస్తా ఫర్నిచర్, గిఫ్ట్స్‌టాయిస్ అమ్మబడును. షాపు కిరాయికి ఇవ్వబడును. Rs 1 లక్ష 50 వేలు Cont: 9849847001.

PACKERS & MOVERS

దేవిశ్రీ SLN ప్యాకర్స్ & మూవర్స్. మీ ఇంటి సామానులు జాగ్రత్తగా ప్యాకింగ్ చేసి ట్రాన్స్‌పోర్ట్ ద్వారా Shifting చేయబడును. అన్నిరకాల వాహనాలు కిరాయికి ఇవ్వబడును. 9440601062.

BUILDING & CONSTRUCTION

SEPTIC TANK CLEANING

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్: నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును, డి.ఎస్.రావు, Cont: 9849145043, 9866584455.

BEAUTY CARE

BEAUTY PARLOUR

HNK, నయీంనగర్ ఫిగరిన్ బ్యూటీపార్లర్‌లో Job చేయుటకు బ్యూటీషియన్ కావలెను. సంప్ర: 9866767852.

COMPUTER EDUCATION

ఉచిత కంప్యూటర్, టైలరింగ్ శిక్షణ PGDCA, టైలరింగ్ & కటింగ్ నేర్పబడును. UCIT Computer Education. Kishanpura, HNK. 9966343485, Wesley Public School, Kazipet: 9849944406.

EDUCATION

RMP Doctors Training+ Certificate (Para Medical Course, Delhi) Qul: 10th Pass, Age: 18 to 55Years. ✆ 9603878980/ 8639475709

అడ్మిషన్లు ప్రారంభం పరిమిత సీట్లు మాత్రమే యాదాద్రి జిల్లా ఆత్మకూర్ జూనియర్ కళాశాల ఆత్మకూర్‌లో ప్రభుత్వ గుర్తింపుచే వృత్తి విద్యాకోర్సులు 1. ప్రీప్రైమరీ టీచర్ ట్రైనింగ్, 2. హెల్త్‌కేర్ మల్టీపర్పస్ వర్కర్. అర్హత: SSC, స్త్రీ/పు. 9 నెలల కోర్సులు. 99858 58864, 99894 99978.

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

10/12 చదివిన M/F ఎక్కువ జీతంతో సేఫ్టీ ఫీల్డ్‌లో ఉద్యోగ అవకాశాలు TUV Rheinland- NIFE - కోర్సులో చేరండి. Ph: 8328014080.

B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed (Direct Exams March 2018) L.B.nagar Hyd/ M.nagar Geetha Acadamy Cell: 8106712628, 9441016103, 9701420421

HOME TUTIONS

Inter II Year Maths & Physics Well Exp. Nakkalagutta HNK, Timings: 6.00 PM to 8.00 PM. Ph: 9848875873.

Home Tuitions I to X (State & CBSE) & Inter Sub: Maths, Physics, Chemistry Ph: 9573226881, 7799878714.

Only 2 Weeks Inter All Subjects Pass Physics, Chemistry NEET/ IIT Coaching & Provide free Books. Ph: 9000227306

Result Oriented Home Tuitions చెప్పబడును. IIT & Regular, 1st to 10th Class. Cont: 8919676065, HNK.

Home Tuition 1st to X (State & CBSE), Inter, Diploma (Maths), మరియు B.Tech (E.C.E) Subjects చెప్పబడును. Ph: 9701617102. Add: Kishanpura.

DISTANCE EDUCATION

Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MSW, MCA, MBA, J.M.C., I.T BLISC, MLISC. Cell: 9030577221, 9392919190.

Exams in March 10th, 10th, ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లొమా, B.Tech(All), M.Tech, MBA, M.Phill, Ph.d పూర్తి, for details. Cont:- 9959068816, 9494622053, WGL.

JOB TRAINING

Solar Power Jobs-on Job Training with Employment ITI/Diploma/B.Tech. All Streams Eligible. ✆ 99593 89401, 92462 76674.

ఉపాధి కల్పన కోసం 2 నె॥ ఉచిత శిక్షణ మరియు భోజన వసతి NSDC సర్టిఫికేట్ & 2 సం॥ సపోర్ట్. అర్హత: 10th, Inter, Degree ఆపై In HNK Ph: 8008061353.

FINANCIAL SERVICES

FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 8977800014, 040-40020011. www.fortunecreditservices.com

FOOD & RESTAURANTS

CATERING SERVICES

స్నేహ క్యాటరింగ్ సర్వీసెస్ అన్ని రకాల వంటలు & క్యాటరింగ్ చేయబడును. అన్ని ఫంక్షన్లకు, మీటింగ్‌లకు ఆర్డరుపై టిఫిన్లు, మీల్స్ సప్లై చేయబడును. Cont: 9963214996, 9640721125.

బాల క్యాటరింగ్ సర్వీసెస్, అన్ని రకాల వంటలు మరియు క్యాటరింగ్ చేయబడును. అన్ని ఫంక్షన్‌లకు సంప్ర: N.గణేష్ & బ్రదర్స్, HNK, WGL. Cont: 9395358002, 9346850482.

సంతోషీమాత హోమ్‌ఫుడ్స్ & లే.హాస్టల్ అన్ని రకముల శుభకార్యములకు పిండివంటలు ఆర్డర్‌పై సప్లై చేయబడును. ఫ్రీ డెలివరి, 9014854980, 9849302138.

HEALTH CARE

HOMEOPATHY

ఎంతటి అసాధ్య వ్యాధులకైనను హోమియో చికిత్సకై సంప్ర॥ 28 సం॥ల Exp. Dr. సిహెచ్. జితేందర్, BHMS శ్రీ రాజరాజేశ్వర హోమియో క్లినిక్, Opp: న్యూ బస్టాండ్, హన్మకొండ. సెల్: 9849117394.

WEIGHT LOSS CENTERS



HOME NEEDS

PEST CONTROL

చెదలు, బొద్దింకలు మరియు అన్నిరకాల పెస్ట్ సర్వీస్ (వాసనరాని) కెమికల్స్ SS HICARE PEST CONTROL (I) PVT LTD (ISO Certified) ✆ 9959955554/ 9177567788.

చెదలు, బొద్దింకలు, ఎలుకల నివారణకు వాసనరాని కెమికల్ వాడబడును. 10 సం॥ల గ్యారెంటీ ఇవ్వబడును. రి.నెం. 1816. సంప్ర॥ CITY@PEST CONTROL. ఫోన్: 9246364485/ 9542487565.

INDUSTRY

MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.

పేపర్ ప్లేట్స్ మిషన్స్ బఫేట్ మరియు సిట్టింగ్ ప్లేట్స్ తయారుచేసే మిషన్స్ అమ్మబడును. & సర్వీస్ 1 Yr. వారంటీ కలదు. Cont: 9985188057, 0870-2972555.

PROFESSIONAL SERVIES

VAASTU

గౌరువాస్తు ఇంజనీర్‌గా గౌరు తిరుపతిరెడ్డి గారి వద్ద శిష్యరికము పొంది 30 సం॥ల అనుభవము కల్గిన కె.జయరాములు హన్మకొండ వాస్తు సలహాలు, సవరణలు, ప్లాన్స్‌కు సంప్ర॥ 9676982162.

PERSONAL INTEREST CATEGORY

TAILORING

బ్యూటీషియన్, టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వబడును. వయస్సు: 45 సం॥ లోపు మహిళలకు మాత్రమే. 60 రోజుల శిక్షణ సంప్ర॥ 8297263586, 7981498911.


PEOPLE CARE

OLD AGE HOME



REAL ESTATE

భూపాలపల్లి పట్టణంలోని శుభమస్తు షాపింగ్‌మాల్ వెనుక గల 500 గజాల భూమిని మొత్తంగా / గుంటల లెక్కన అమ్మబడును. సం॥ 9912949990, 8247894498.



FLAT FOR SALE

Excise Clny. Adj Bhavani Nagar 2&3 B/R. Deluxe Flats for Sale. Peacefull Locality, Vitrified Tiles, Smooth Finished Walls, Teakwood Doors, UPVC Windows, Intercom Facility. No Common Walls. GWMC Approved Projects. 100% Vaastu. Work in Progress. Loans Can be arranged. Cell: 9848045527.

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

2 BHK ఫుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్, కార్ పార్కింగ్, ఎమినిటీస్, వరంగల్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, మెయిన్‌రోడ్, అదాలత్ చౌరస్తా హన్మకొండ. 7097784955, 9885156761.

3-BHK Delux Apt. in Premnagar Colony, Naimnagar, Opp: Lane to KU 1st Gate 1620 Sq.Ft. Ready for Occupancy. Vaastu Complient. 9866773400.

2 BHK with Car Parking & Lift Facility. 2nd Floor, (B4) Kolanu Krishna Mansions, Ramnagar, Hanamkonda. Ph: 9848839440.

HOUSE FOR SALE

Boduppal Jyothi Nagar St No.2, 150 Yds Near Indira Nagar Busstop W/F Reast Eeshanyam Road Loan Avail. Rs. 45 L ✆ 9985017349

3 BHK, 284 Sq.yd, E/F S/R, 75 Lakhs, Good Quality House At Gopalpur, HNK (No Brokers). Ph: 8328424760

West City లే అవుట్ వెంచర్‌లో 150 yardsలో రెండు ఇండిపెండెంట్ ఇండ్లు అమ్మబడును. ఇంజనీరింగ్ ప్లానింగ్ & 100% వాస్తు. సంప్ర॥ 8142891119, 8341371180.

24 లక్షలకే B.B.నగర్ దగ్గరలో వరంగల్ హైవేను ఆనుకొని HMDA డీలక్స్ Indp., 2BHK ఇంట్లో A/c, T.V., ఫుల్ ఫర్నిష్డ్ మరియు ఓపెన్ ప్లాట్స్ కలవు. విత్ బ్యాంక్ లోన్. Ph: 8019959696.

వరంగల్ శివనగర్‌లో #16-4-1010/1, 85 గజాల బిల్డింగ్ 21 లక్షలకు అమ్మబడును. ఫోర్ట్ రోడ్, సాయిబాబా గుడి దగ్గర. Ph: 9490862161, 8328182266.

గవిచర్ల క్రాస్‌రోడ్, వరంగల్ RTA ఆఫీస్ దగ్గర, శేషాద్రి హిల్స్‌లో 3 Bed Room Duplex House అమ్మకం. సంప్ర: 9912193191, 8074062463.

బిల్డింగ్ For Sale గ్రౌండ్, 1st, 2nd Floor, 4500 Sft. కమర్షియల్ కాంప్లెక్స్ అమ్మబడును. NGOs కాలనీ, బాలయ్య జంక్షన్ North East 7569959595.

శామీర్‌పేట దగ్గర HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధరలు 24 లక్షలు & 30 లక్షలు & ఓపెన్ ప్లాట్లు 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. PMAY, స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd అశోక్ ✆ 95159 79010.

ఖమ్మం పట్టణం, గాంధీచౌక్ (ఆంజనేయ స్వామి విగ్రహం ఎదురుగా)లో షోరూమ్‌లకు అనువైనది. 225 చ॥అ॥ విస్తీర్ణంలో నూతనంగా నిర్మించబడిన గ్రౌండ్‌ఫ్లోర్, 1st ఫ్లోర్ కమర్షియల్ బిల్డింగ్ అమ్మకానికి మరియు లీజు (or) అద్దెకు కలదు. Cell: 9399908235, 8897048741

HNK ప్రశాంతనగర్, తారా బార్ ఎదురుగా, S/F 216 గజాల G+2 లిఫ్ట్, పెంట్‌హౌజ్ ఫుల్ ఫర్నిష్డ్ బిల్డింగ్ అమ్మబడును. సద్గురు రియల్‌ఎస్టేట్స్. 9949023355, 9395511112.

333 Yards, North / Face, G+2 House For Sale, at Prime location Balasamudram (No Brokers). Cont: 9849443423.

ఇండిపెండెంట్ నూతన గృహములు 100 చ॥గ॥ నుండి 300 చ॥గ॥ల లో నిర్మించినవి. HNK లో అమ్మకమునకు కలవు సంప్ర॥ కన్నల్లెట్స్, 8074711158.

LAND FOR SALE

వరంగల్‌లోని కొండపర్తి(గ్రా) అవుటర్‌కు 4 km దగ్గరలో 20 ఎకరాలు (3భాగాలుగా)/సింగిల్ బిట్‌గా గాని అమ్మకమునకు కలదు. Cell: 9949708057, 9949067222.

WGLలోని తొర్రూరు-ఖమ్మం హైవేకి దగ్గర నర్సింహులపేటలోని పేపరు చెట్లు కలిగిన 12-ఎకరాల తోట, 2-బావులు & తొర్రూరు బస్టాండ్ దగ్గరలో 350-గజాల ప్లాట్ క్లియర్ టైటిల్‌తో అమ్మబడును. 8328092831.

వర్ధన్నపేటలో 1 1/2 ఎకరము భూమి, జఫర్‌ఘడ్ మెయిన్ రోడ్డుకు 2nd bit నందు అమ్మకమునకు కలదు. Cont: 9676843187.

PLOT FOR SALE

HMDA Approved Plots Near B.B.Nagar Toll gate, Villas Firzatiguda. WGL- Hyd Highway. EMI, Bank Loan Available. Ph: 9550631437.

550 Yards Plot with Compound Wall and LRS Paid, Clear title for sale at Ganesh Nagar Colony, Deshaipet Road, WGL. Cell: 9849422542.

We purchase plots at Abdullapurmet, Batasingaram, HYT Ngr & Vastu cutting plots anywhere spot payment. P.K.Ragunath. ✆ 9908520843/ 9849645602.

యాదాద్రిలో ప్రప్రథమముగా YTDA లేఅవుట్ L.P.No. 01/2016. 90 ఎక॥ HMDA నామ్స్‌ప్రకారం డెవలప్ చేయబడి 2వ తిరుపతిగా ప్రసిద్ధి చెందుతున్నది. ✆ 7095434655.

HNK, వడ్డేపల్లి ఫిల్టర్‌బెడ్ రోడ్, పోలీస్‌కాలనీ, సాయిస్పందన స్కూల్ దగ్గర N/E కంపౌండ్, రూం H.NO. LRS కట్టిన 490 యార్డ్స్ ప్లాట్ అమ్మబడును. 9440146780.

HNK KUDA ఎన్‌క్లేవ్‌లో సెయింట్ పీటర్ స్కూల్ వెనకాల స్ట్రీట్ నెం. 11 లో ఈస్ట్ ఫేస్ 40x60= 266.6 యార్డ్స్ ప్లాట్ నెం. 137 గల ప్లాట్ అమ్మబడును. 9440146780.

KUDA వారి "O" సిటీలో E/F 36'x60' ల 240 చ॥గ॥ ఓపెన్ ప్లాట్ మరియు హన్మకొండలో NIT దగ్గర 2 BHK ఫ్లాట్ అమ్మకం కలదు నో బ్రోకర్స్ సం॥ 9849060665.

హైదరాబాద్ హయత్‌నగర్ (మండలం) పెద్దఅంబర్‌పేట, కోహెడ, పసుమాముల జనచైతన్య, తొర్రూర్, మునగనూరులలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా ✆ 9848775981, 9391775981.





హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, ఆదిబట్ల, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

గ్రేటర్ WGL మున్సిపల్ పరిధిలో Kuda అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్‌రోడ్ ఆనుకొని అన్ని అభివృద్ధితో రెసిడెన్షియల్ ప్లాట్ & బ్యాంక్ సౌకర్యం కలదు. సంప్ర: K.M.Reddy. 8897731314.

జనచైతన్య హైదరాబాద్ వెంచర్స్ మరియు శ్రీమిత్ర, కోహెడ, హిమాయత్‌నగర్, అంబర్‌పేటలో ఓపెన్ ప్లాట్స్ కొనబడును. Contact: 98491-23347

గ్రేటర్ Wgl మున్సిపల్ పరిధిలో 'కుడా' అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్‌రోడ్డు ఆనుకొని అన్ని అభివృద్ధులతో రెసిడెన్షియల్ ప్లాట్లు & బ్యాంక్‌లోన్ సౌకర్యం. శంకర్ Ph: 7075542277.

అలేరు హైవే నుండి 2Km దూరంలో యాదాద్రి మండలం 1600 చ॥ గజాల Plot గజం 1100 మాత్రమే Cont: 9948950959,9391309775.

గ్రేటర్ WGL మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన కుడ ఆమోదించిన లేఅవుట్ ప్లాట్లుకై సంప్ర:- 9032111600.

Yadagirigutta లో Plot for Sale contact: 90005 40366.

ఘీమారం To దేవన్నపేట్ ORR ప్రక్కన మధురానగర్ 2 ప్లాట్స్ (30 X 60) N/W & మడికొండ చక్రి హోమ్స్ నుండి 266 గ॥ (E/F) ఓపెన్ ప్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్. 9908763139.

ఎనుమాముల మార్కెట్ మేన్ గేట్ ఎదురుగా రోడ్డు బిట్ మహేశ్వరి కారంపొడి మిల్ ప్రక్కన 444 Sq N/f LRS ఫుల్ అమౌంట్ Paid, 9441060620, 9959714950.

మడికొండ నుండి ఎలుకుర్తి వెళ్ళు B.T రోడ్డు ఫేసింగ్ (200 Ft రింగ్ రోడ్డుకు అతి సమీపంలో) 150, 200, 250 చ॥గ॥లు క్లియర్ టైటిల్ కల్గిన ప్లాట్లు అమ్మబడును. సంప్ర॥ 9849278075, 9701307439.

మడికొండ ఆంధ్రజ్యోతి ఆఫీసు దగ్గర విశాల్ హౌసింగ్ వెంచర్ నుండి 250 గ॥ W/F P.No.51 అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. సం॥ 9885381382, 8121330254.

మడికొండ సాక్షి ఆఫీస్ దగ్గర, 230 గ॥ ప్లాట్ అమ్మకం. Hyd మెయిన్ రోడ్డుకై 2వ ప్లాట్. సెల్: 7780230808, 9963213371.

వరంగల్ గిర్మాజీపేట్‌లో Near నర్సింహారావు హాస్పిటల్ దగ్గర 175 గ॥ల ప్లాటు అమ్మబడును. H.No: 10-4-125/1 నో బ్రోకర్స్, క్లియర్ టైటిల్, 8341079345, 7799177555.

HNK రాఘవేంద్రనగర్ (బాలయ్య హోటల్ ప్రక్క వీధిలో) 30X30 తో 100 గజాలు Open Plot అమ్మబడును. ధర: గజం 20,000/- 7989511336.

HNK పరిమళకాలని తేజ స్కూల్ దగ్గరలో (35 X 58) 225 గజాల W/F గ్రామ పంచాయతి పరిమిషన్‌తో వున్న ప్లాట్ అమ్మబడును. Cont: 9000423355, 9395511112.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర Layout Plot 500 Yrds E/F 60x75 సైజ్ గల ప్లాటు అమ్మబడును. Cell: 9989356400.

GRAND OPENING On 7-1-2018
DTCP APPROVED LAYOUT @ YADADRI
Per Sqyd 3999/-
Yadadri-Wangapally Main Road
9948087333
9948087444

YTDA Layout @ Raigiri
Yadhadri on Warangal Highway 4 Line Road facing venture
With full Developments
BANK LOAN / EASY EMI Facility available
8897731126

SHOP FOR SALE

మెన్స్ & ఉమెన్స్ బ్యూటీ పార్లర్ మంచి ఇంటీరియర్ మెటీరియల్ కల్గిన నయీంనగర్ లోని పార్లర్ అమ్మబడును. Price: 6,00,000. Ph: 9652324252.

LEASE / RENT

HNK, వడ్డేపల్లి పిల్లర్‌బెడ్, మెయిన్‌రోడ్, సప్తగిరికాలనీ వద్ద N/E కార్నర్, కంపౌండ్, రూం, బోర్ గల 800 గ॥ ప్లాట్ రెంటుకు, లీజుకు ఇవ్వబడును. Ph: 9849457736.

KNR నుండి 2 KM దూరంలో గ్రా: చింతకుంట VMD మెయిన్ రోడ్‌కి ఆనుకొని 2 ఎ॥ 4 గుం॥ స్థలంలో నిర్మించబడిన 2 షెడ్లు 5000 S.Ft. కొన్నది, మరో 1 షెడ్ 7500 S.Ft. కొన్నది లీజుకు ఇవ్వబడును. ఆసక్తి గలవారు సంప్ర: MA.Saleem. Cell: 98495 99194.

WANTED

హన్మకొండ, కాజీపేట, వరంగల్ నందు N/F, E/F కల్గిన LRS ప్లాట్లు కొనబడును. సంప్రదించండి. సెల్: 9177792143.

10 నుండి 20 ఎకరాల భూమి కావలెను. హైదరాబాద్ నుండి 80 కి.మీ. పరిధిలో 2 నుండి 2.5 లక్షల వరకు అమ్మదలచిన వారు సం/- 8639022385/ 9177834970.

యాజమాన్యాలు తమ పాఠశాలను లీజుకు ఇవ్వదలచినచో లేక బిల్డింగ్ & స్థలము పాఠశాల నడుపుటకు కిరాయికి ఇవ్వదలచినను. సంప్ర:- 9866073032.

ప్రముఖ విద్యాసంస్థకు వరంగల్, హన్మకొండ పాఠశాల ఏర్పాటుకై 10-12 వేల Sft విస్తీర్ణంలో బిల్డింగ్ కావలెను & ఏమైనా పాఠశాలలు లీజుకు లేదా అమ్మకానికి ఉన్నచో సంప్ర: Ph: 9550843043.



HNK బస్టాండ్ పద్మాక్షి గుడి రోడ్డులో బాలాంజనేయ స్వామి గుడి వద్ద (ఆంధ్రాబ్యాంకు ప్రక్కన) షట్టర్స్ కిరాయికి ఇవ్వబడును. 9966524911, 9849313697.

HNK కిషన్‌పుర శ్రీ రాఘవేంద్ర అపార్ట్‌మెంట్‌లో అత్యాధునిక వసతులతో కూడిన 3 BHK ఫ్లాట్ కిరాయికి ఇవ్వబడును. సంప్ర॥ 9491144463, 9000691180.

హన్మకొండ Zakriya కాంప్లెక్స్‌లో 2 షట్టర్స్ 500 SFT గలది కమర్షియల్ షాప్‌కి కిరాయికి ఇవ్వబడును. Cont: 9866314012.

సుబేదారి మండల ఆఫీసు దగ్గర # 2-7-1264 Duplex, 4 B/R, 2 Halls, Modern Kitchen తో కిరాయికి కలదు. 97015-06261, 83743- 64387.

To Let ఫ్యామిలీస్, 2 BHK & ఆఫీస్‌లకు అనుకూలం. 2 పోర్షన్స్, కార్ పార్కింగ్, భద్రకాళి పెట్రోల్ బంక్ దగ్గర, ములుగు రోడ్, HNK - 7093031174, 9705035565.

HNK నక్కలగుట్ట, హరిత హోటల్ Opp: S.V. Arcadeలో 1 & 2nd ఫ్లోర్ 4000 Sft. కాంప్లెక్స్‌లో కిరాయికి ఇవ్వబడును. 9949023355, 9395511112.

100% వాస్తుతో అందమైన 2 BHK & 1 BHK గ్రౌండ్ ఫ్లోర్ విశాలమైన గదులు, హాల్, Spl. పూజ గది, స్టోర్ రూమ్ & డ్రాయింగ్ రూమ్ with కిచెన్ మరియు కారు పార్కింగ్, 24 గం॥ నీటి వసతి గల ఫ్యామిలీ పోర్షన్స్ సత్యసాయి కాలనీ, KUC పెట్రోల్‌బంక్ వెనుక వైపు గలవి అద్దెకివ్వబడును. సం॥ 9908832220.

HNK # 1-7-1589, శ్రీనివాసనగర్, హనుమాన్ గుడి ఎదురుగా, 2BHK 24hr నీటి వసతి, 1st ఫ్లోర్ రూ: 7500, 2nd ఫ్లోర్ రూ: 6500 అన్ని వసతులతో కిరాయికి ఇవ్వబడును. 9395561655, 9490157175.

COMMERCIAL

హన్మకొండ అదాలత్ సర్కిల్ డి మార్ట్ వెనుక లేన్ సెకండ్ ఫ్లోర్ (2000 SFT) కిరాయికి ఇవ్వబడును. కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

ఆఫీసులకు ఉపయోగం. సంప్ర: 9985064563.

10,000 Sft 3 Flrs Building హాస్పిటల్స్, విద్యాసంస్థలకు అనుకూలమైనది. విజయ టాకీస్ రోడ్, హన్మకొండ నందు కిరాయి గలదు. సంప్ర॥ 9849450653.

హన్మకొండ K.U 100 Ft రోడ్డు శ్రీ బాలాజీ కాలేజీకి ఎదురుగా 3 ఫ్లోర్స్ సెల్లార్, 8000 SFT గల బిల్డింగ్ కాలేజీ, హాస్పిటల్స్ కమర్షియల్ ఆఫీస్‌కు కిరాయికి ఇవ్వబడును. Cont: 9908351034.



Wanted chefs & captains and stewards for restaurant. Cont: 7799364321, 9705619110.

Requires- DSBA, DPBA, LP. Age: 30- 35 Yrs, Edu: Graduate, Experiance: Morethan 2 Years, Digital Owned Tab/ Ipad. Ph: 9908290821.

Navya Sadguru Chit Funds Wanted in Collection Boys, Qly: Min. 10th class, Experience Candidates 1st preference. Interview TM:10 AM-1 PM, 4 PM-6 PM, Add: Ramnagar, HNK, ABK Mall. Ph: 9949292865, 0870-2540440.

Urgently Req.Highly lExp Trainers & Office lStafffor Satya Technical Institute, Hyderabad 1) Welder 2) Auto CAD 3) Soft Skills 4) Front Office Manager & Tele Callers (F) 5) PR & Business Development Manager. Exp: 5-7 yrs., Salary negotiable. 82477 17684, 91770 95149.

Need M/F with Eng Fluency to Meet Schools to Promote Spoken English Program Salary: 20,000/- PM. ✆ 8919641609

Wanted Senior Marketing Persons Part Time/ Full time for a Reputed 20 Yrs Old Real Estate Company for Venture @ Raigiri, Yadhadri & 4 Line Road Facing YTDA Layout High Commissions Paid for More Details Ph: 8897731126.

Tally (3), Receptionist (3), Marketing Executives (3), Photoshop Designers (3). Merit Sap Institute, GMR & GS Complex, Kishanpura, HNK. 9440217690.

Data Entry Operators required with typing Speed 35 wpm, Hanamkonda. Cont: 7013191371, 8639451007.

Hema Hyundai Authorised Dealers for Hyundai Motors Needs: Sales Executives: Any Graduate (2 Wheeler is Must) with good Communication Skills. Receptionist: Good looking Female graduates with good Communication Skills. Walk in with Resume on 08-01-18 between 11 AM To 1 PM., To Hema Motors (P) LTD, OPP. Govt. ITI, Mulugu Road, Warangal. ✆ 8008204442.

A Leading MNC (USA ESTD.) is Looking for Marketing Executives (M/F) and Team Leaders (100 Positions) Recruitment All Over AP & Telangana (All Districts) Qly: PG, UG and Sal: 10K - 15K (Fixed Salary + Excellent Incentives) Contact us at: hr@avadoha.com ✆ 9100666352

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో మునలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కం॥లో పనిచేయుటకు M/F కా॥ MM, CMM, AGM, Retd, Empy(P/F). Q:10th. అర్జెంట్‌గా కావలెను. జీ॥10K+Inc.✆ 9177374695.

హన్మకొండలో గల హాస్టల్‌లో క్యాషియర్‌గా చేయుటకు M/F క్యాషియర్‌లు కావలెను. మాస్టర్లు, స్వపర్స్, క్లీనర్లు కావలెను. సంప్ర: 9963214996, 9705513555, 9640721125.

ముసలి బామ్మలకు సేవ చేయుటకు ఆయాలు (స్త్రీలు) కావలెను. జీతం: నెలకు 10,000/- + భోజనం+ వసతి. సాయిబాబా వృద్ధాశ్రమం సికింద్రాబాద్-09. ✆ 9505512220/ 9247593725

ప్రముఖ సంస్థలో వంట చేయుటకు మాస్టర్స్ అనుభవం ఉన్నవారు వెంటనే సంప్ర॥ 80748-50761.

TS RTC- Wgl 1&2, NSPT డిపోలలో గల A/C రాజధాని బస్సులలో TV- ఆపరేటర్ చేయుటకు అటెండర్లు కావలెను. 9705513555, 9640721125.

శ్రీ గాయత్రి (ఎంపోరియం) బ్యూటీపార్లర్ నందు పనిచేయుటకు బ్యూటీషియన్ కావలెను. Add: సుమంగళి ఫంక్షన్‌హాల్. Ph: 9177301246.

Wanted Staff MNC International Company Hiring for new Candidates Only Female Edu: 10+2 (or) All Degree. Age: 18-30, Salary: 5K-15K, 9553655631.

Sanvee RR Infra, రియల్ ఎస్టేట్ కంపెనీలో టెలికాలర్స్ / మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. మంచి జీతం + ఇన్సెంటివ్స్. హంటర్‌రోడ్‌లో మా ఆఫీస్. 9010230303.

Medzone Pharmacy Branch నందు పనిచేయుటకు అనుభవం కలిగిన Pharmasist కావలెను. Attractive Salary, తొర్రూరు, 8555094253.

యోగ, ఫిట్‌నెస్ సెంటర్‌లో పనిచేయుటకు ట్రైనర్స్ అనుభవము ఉన్నవారు వెంటనే కావలెను. సంప్ర: Cell: 8074850761, HNK.

GNM / B.Sc. నర్సింగ్ స్టాఫ్ మరియు ఆయాలు, వార్డ్ బాయ్స్ కావలెను. Cont: 8919641803, 9059543101.

హంటర్ రోడ్డు ట్రాక్టర్ షోరూంలో పని చేయుటకు Lady కంప్యూటర్ ఆపరేటర్ with అడ్మినిస్ట్రేటివ్ [Exp] కావలెను. మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్ జనగాం, నర్సంపేట, ములుగు, పరకాల నందు కావలెను. Kubota ట్రాక్టర్స్, WGL, Ph: 7997991536.

HNK, నక్కలగుట్ట, హౌజింగ్ బోర్డు కాలనీలో కేబుల్ (డిష్)లో పనిచేయుటకు యువకుడు కావలెను. సంప్రదించండి. సెల్: 9966999902.

ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. హన్మకొండలో గల కేర్ డయాగ్నస్టిక్ సెంటర్ నందు పని చేయుటకు ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. ఆకర్షణీయమైన వేతనం. సంప్రదించండి: 9247066524, 0870-2544547.

పనివారు కావలెను. హైదరాబాద్‌లో ఉండి ఇంటి, వంట పని వృద్ధుల సేవ పిల్లల పోషకుణ స్త్రీలు కావలెను. ✆ 8019222989/ 040-48555762/ 763

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడానికి, పిల్లలను చూసోవడానికి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ.✆ 7032025222

SS గ్రూప్‌లో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, B.Sc కెమిస్ట్రీ & ITI ట్రేడ్స్ కావలెను. జీతం: 13,000 - 17,000 రూం + మీ. సౌకర్యం. ✆ 9553633437/ 9951037941.

HNK, నక్కలగుట్ట, మిత్ర రెసిడెన్సీ లాడ్జ్‌లో పనిచేయుటకు రూం క్లీనింగ్ బాయ్స్ కావలెను. రూం+భోజనం, ఆకర్షణీయమైన జీతం, సంప్ర॥ 9700094562, 0870-6450999.

కరీంనగర్ జిల్లా వేములవాడలోని కాలేజీకి అటెండర్‌గా పని చేయుటకు యువకుడు కావలెను. భార్యకు ఉద్యోగం, ఉచిత వసతి, పిల్లలకు ఉచిత విద్య. ఉద్యోగికి కలిపి రూ. 10 వేల నుండి 12 వేల వరకు వేతనం. సెల్: 92469 32088.

తొర్రూర్‌లోని మహాలక్ష్మి ఆపే ఆటో షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎక్జిక్యూటివ్స్ కావలెను. జీతం+TA ఇవ్వబడును. సేల్స్ చేసిన బండికి ఇన్‌సెంటివ్ కూడా ఇవ్వబడును. Cell: 9848558120, 9000911844.

యాదగిరిగుట్ట ఫామ్‌హౌజ్‌లో పనిచేయుటకు భార్యభర్త జంట 30-40సం॥ వయసు కల్గిన వారు కావలెను. చదువున్న వారికి ప్రాధాన్యత సంప్ర॥ ✆ 90005 40366.

"Pioneers" ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో పనిచేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: 10+2. జీ: 8K to 12K ✆ 7095285600 / 9010832600.

VLCC కరీంనగర్‌లో వర్క్ చేయుటకు Male బ్యూటీషియన్, డైటీషియన్ (F) (అర్హత గ్రాడ్యుయేట్) స్కిన్ థెరపిస్ట్, or హోంసైన్స్), రిసెప్షనిస్ట్ (F) కావలెను. ఆకర్షణీయమైన జీతం + రూం + food, వసతులు కలవు. సంప్ర: 88858 25678.

లేడీ టెలికాలర్ Job: లేడీస్/ వికలాంగులు 45 days ట్రైనింగ్ Age: 18 to 45, Qly: SSC, హాస్టల్ వసతి కలదు. Sec-bad. Ph: 9154326219

న్యూహెల్త్‌కేర్ సంస్థలో పనిచేయుటకు హెల్త్‌కేర్ అసిస్టెంట్, నర్సింగ్ పేషంట్‌కేర్ కొరకు (M/F) కావలెను. ఉచిత ట్రైనింగ్ + ఫ్రీ వసతి+ భో+ జీ॥ 8000-16000. 9966310143/ 7799087387

కళ్యాణ లక్ష్మీ మ్యారేజ్ బ్యూరోలో పనిచేయుటకు లేడి రిసెప్షనిస్ట్ & టెలికాలర్స్ కావలెను. కాజీపేట (కాల్ టైమ్ 10 AM - 5 PM) 9393454242, 9948382838.

ఆరోగ్యరంగానికి సంబంధించి Fieldలో పనిచేయుటకు స్త్రీ/ పురుష అభ్యర్థులు కావలెను. Part/ Full time జీతం 25,000/- మరియు 15,000/- సంప్రదించండి. ప్రొ॥ జ్ఞాన ✆ 9494773030, 9494553030.

TV2 తెలంగాణ ఛానెల్‌లో పనిచేయుటకు తెలంగాణ అన్ని జిల్లాల నుండి రిపోర్టర్స్, జిల్లా ఇంచార్జ్‌లు కావలెను. Ph: 9666167292, 8500591614, 7095009705.

Shine & Styles Men & Women's బ్యూటీపార్లర్‌లో పనిచేయుటకు లేడీ బ్యూటీషియన్ కావలెను. ✆ 9182082451.

Wanted Sales Executives. Those are having exp in Coconut Oils for Entire District. Ph: 7997083317 jumappansm@gmail.com

హన్మకొండలోని ప్రముఖ లాడ్జ్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ 4 M/F, రూం బాయ్స్ 6 M, Exp. 2 సం॥ ఆకర్షణీయమైన జీతం. Ph: 9290443827.

ఫిజియోథెరపి క్లినిక్ నందు పనిచేయుటకు లేడి ఫిజియోథెరపిస్ట్ మరియు లేడి ANM/ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. Contact: 8374823555.

Hyd కోఠిలో లేడీస్ హాస్టల్‌కై లేడీవార్డెన్, లేడీకుక్, వాచ్‌మెన్ ఫ్యామిలీ కావాలి. ఏజ్: 35 సం॥లోపు, భోజనం+ వసతి సౌకర్యం. ఆసక్తి గలవారు మాత్రమే సంప్రదించండి. ✆ 7702189110.

Fridge And A.C వాటర్ కూలర్, బాటిల్‌కూలర్ రిపేరింగ్ చేయుటకు మెకానిక్ కావలెను. ట్రైనింగ్ ఇవ్వబడును. 9701836064, 8074639464.

ప్రముఖ ఫర్నీచర్ షోరూంములో పనిచేయుటకు సేల్స్ పర్సన్స్ (Male / Female) కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 8096376497.

లేడీ టెలికాలర్ కావలెను. కంప్యూటర్ అవగాహన కలిగి మంచి వాక్చాతుర్యం కల లేడీ టెలికాలర్ సంప్రదించగలరు. 9490407992.

2 లేదా 3 సంవత్సరాల అనుభవం, LMVD లైసెన్స్ కల్గిన కార్ (CAR) డ్రైవర్ కావలెను. 8-1-18 నాడు నేరుగా సంప్రదించగలరు. ఉ॥11 గం. నుండి 1.00 వరకు. హేమా మోటర్స్, Opp. Govt ITI, ములుగు రోడ్, వరంగల్. ✆ 8008204442.

KUC 'X' Road Hanamkonda జిరాక్స్ సెంటర్‌లో పనిచేయుటకు అనుభవం కలవారు కావలెను. సంప్రదించండి: 9866548151.

Wanted Female Experienced Telecallers. Contact: Sri Consulting, Mob: 9397092929, 9398147914.

FMCG (ప్రొడక్ట్స్) డిస్ట్రిబ్యూషన్స్ చేయుటకు గూడ్స్ ఆటో నడుపుటకు డ్రైవర్స్ కావలెను. HNK, WGL, KZP. Cont: 9490133359.

Required Female Receptionist, Fluence in English. MHM Review Overseas Educational Institute, Mayuri Mall, HNK, Ph: 9010845887.

MARKETING / SALES

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆదునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకోండి. Ph: 9701763388

తెలంగాణ జిల్లాల యందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన టూవీలర్ కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. సంప్ర: 9393599644.

FACULTY / TEACHERS

Pre-Primary-2, I to VI Maths, VII to X Maths, III to VII Social, VIII to IX Physics & IIT Physics & Maths. Wardens (M) -2, (F)-2, PET-1, HNK. 9848717161, 9848875873.

Wanted Teachers to teach Pre. Primary I-VI Science, Social E/M Aravinda Public School. Rangashaipet, WGL. 8374793968.

To teach English, E.V.S for UKG, I & II and Maths I-V Classes. Vignan Model School / EM, Dharmaram. 8341599333.

DRIVERS

ఉద్యోగ అవకాశాలు: హైదరాబాద్ నందు ఒక ప్రముఖ Pvt కంపెనీలో పనిచేయుటకు మంచి అనుభవం గల డ్రైవర్స్ & ఆఫీస్‌బాయ్స్ కావలెను. జీతం + ఉచిత భోజన వసతి ఇవ్వబడును. ✆ 9100666350



గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడీ+, 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 8న. ✆ 98662 46466.

శ్రీశరణాంబటూర్స్ అంబర్‌పేట Hyd. 10/2 & 21/3 4 జ్యో॥ +5 ద్వా॥ మ॥ ప్రదేశ గుజరాత్, రాజస్తాన్ యాత్ర 5/3 21/3 కాశీ లో (9 ని॥), గయ, అయోధ్య నైమిశారణ్య అలహాబాద్, వైద్యనాథ్ జ్యో॥, జనక్‌పూర్, నేపాల్, ఝార్ఖండ్ ముక్తినాథ్ యాత్ర 22/3 & 28/3 పంచారామాలు అన్నవరం, భద్రాచలం యాత్ర 10/2 & 22/4 కన్యాకుమారి, రామేశ్వరం యాత్ర 25/4 & 28/4 షిర్డీయాత్ర 5/5 కర్ణాటక 5/5 & 27/5 చార్‌ధామ్ యాత్ర, 28/6 అమర్‌నాథ్ యాత్ర రైల్ A/C బస్+ టీ+టిఫిన్ సంప్ర: ఎ. సంతోష్ ✆ 9666388301/ 7981134650.

1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశీ 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారకా 20/2 & 6/3 దివ్యదేశం 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్తాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

వరంగల్‌లో జనవరి 21న పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక



పద్మశాలి కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వరంగల్‌లో జనవరి 21న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : హోటల్ వైష్ణవి గ్రాండ్, ఫాతిమా కాంప్లెక్స్, ఫాతిమానగర్, ఖాజీపేట్, వరంగల్.

ప్రత్యేకతలివీ.....

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.

పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, ఇంటి నెం. 1-8-205, బాలసముద్రం స్విమ్మింగ్ పూల్ దగ్గర, హన్మకొండ, వరంగల్. ఫోన్స్ : 8008550132, కరీంనగర్ : 8008551132, నిజామాబాద్ : 8008551131, ఖమ్మం : 8008550131, మహబూబ్ నగర్ : 8008551130, సూర్యాపేట్ : 9177147543, హైదరాబాద్ : 9100058123..

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ID Proof (Aadhar // Passport / Driving Licence / Voter ID) & Photo వెంట తీసుకురాగలరు లేదా మా WhatsApp Number : 8008550212 కు పంపగలరు.

రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మిమిక్రీ ఓ హాస్య ఔషధం



మిమిక్రీ అనగానే అందరికీ గుర్తొచ్చేది పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్. ఒకే గొంతులో వేయి గొంతులు పలికించే స్వర మాంత్రికుడి గురించి ప్రత్యేకించి పరిచయం అక్కర్లేదు. ధ్వన్యను కరణతో ఆయన అంతర్జాతీయ ఖ్యాతినార్జించారు. ఇటీవల వేణుమాధవ్‌పై తపాలా శాఖ ప్రత్యేక కవర్‌ను ఆయన 80వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని విడుదల చేసింది. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే' మిమిక్రీ సమ్రాట్‌ను పలకరించగా పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. మిమిక్రీ రంగంలో వస్తున్న మార్పులను విశ్లేషించారు.

కుటుంబమంతా ఆస్వాదించేలా ఉండాలి

డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్, నేను ఇద్దరం మిత్రులం. కళాశాలలో చదువుకునే రోజుల్లో నాటకాలు వేసి టిక్కెట్లు అమ్మేవాళ్లం. వచ్చిన డబ్బులతో ఆడిటోరియం నిర్మించాం. అంతేకాకుండా ఒకసారి నాటకంలో జయశంకర్ ఆడవేషం కట్టారు. అది నేనెప్పుడూ మరిచిపోలేను.

న్యూస్‌టుడే, కాశీబుగ్గ

సభలు, సమావేశాలు, ప్రత్యేక కార్యక్రమాలకు వచ్చే ఆహూతులను ఆనందింపజేయడానికి, నవ్వులు కురిపించేందుకు మిమిక్రీ ప్రత్యేక ఔషధం లాంటిది. దైనందిన జీవితంలో సరదాగా కాసేపు హాయిగా నవ్వుకోవాలంటే ప్రతి వ్యక్తికీ హాస్యం తప్పనిసరిగా ఉండాలి. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేస్తున్న సమయంలో ఎన్నో అవకాశాలు వచ్చాయి కానీ మిమిక్రీని వదలకుండా అదే నా వృత్తిగా ఎంచుకున్నా.

సినీ నటుడు చిత్తూరు నాగయ్యను ఎంతో అభిమానిస్తా. ఆయనను ఆదర్శంగా తీసుకొనే ఈ కళపై మక్కువ పెంచుకున్నా. అయితే ఇప్పుడు హాస్యం శ్రుతిమించుతోంది. ఇలాంటి వైఖరి మారాలి. కుటుంబమంతా కలిసి ఆస్వాదించే విధమైన హాస్యానికే ప్రాధాన్యం ఇవ్వాలి.

నాకు మిమిక్రీలో గురువంటూ లేరు. చిన్నతనంలో బజారులో వెళ్లే వాళ్లను అనుకరించి వారి గొంతు ధ్వనిని అనుకరించే వాణ్ని. అప్పుడప్పుడు మా ఇంటికి వచ్చిన బంధువుల మాటలను అనుకరించడంతో ఇంట్లో నవ్వుల జల్లులు కురిసేవి. నాకు నేను స్వయంగా ఈ కళను ఇతరుల గొంతు ధ్వనులను అనుకరించి నేర్చుకున్నాను.


మిమిక్రీ కళాకారులకు అన్ని రకాల కళలు వచ్చి ఉండాలి. కళల సమాహారంగా భాషపై పట్టు, ప్రధానంగా ధ్వని అనుకరించే నైపుణ్యం, సందర్భానికి అనుగుణంగా ప్రదర్శన ఇచ్చే సామర్థ్యం ఉండాలి. ఇలా అన్ని ఉంటే శ్రోతల నుంచి ప్రశంసలు అందుతాయి. వేదిక ప్రాంగణం నవ్వులతో నిండిపోతుంది. కె.వి రమణ ప్రోత్సాహంతో 13 ఏళ్ల క్రితం రూపొందించిన మిమిక్రీ కోర్సుకు సంబంధించి 6 విభాగాల్లో తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రవేశపెట్టారు.

దేశ, విదేశాల్లో అత్యధికంగా 10 వేలకు పైగా స్టేజీ షో కార్యక్రమాలు చేసి ప్రేక్షకులను నవ్వించాను. ఎన్టీఆర్ నన్నెంతో అభిమానించే వారు. తనతో సర్వేపల్లి రాధాకృష్ణ వేషం వేయించి, 3 పేజీల డైలాగ్‌లు ఒకే షాట్‌లో చెప్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు నాకు 1970-78లో కళారంగం నుంచి నామినేటెడ్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. ఆంధ్రా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ ఇచ్చారు. తర్వాత కేయూలో జయశంకర్ ఉపకులపతిగా ఉన్నప్పుడు డాక్టరేట్ పురస్కారం ప్రదానం చేశారు.

సినిమాల్లో నటించే సమయంలో అప్పటి నా సహచర నటులు మద్రాస్, హైదరాబాదు వచ్చి స్థిరపడాలని చెప్పేవారు. తెలుగు భాష, ఉన్న ఊరు కన్నతల్లిలాంటిదని భావించా. అందుకే తెలుగు భాషలో ఎన్నో పర్యాయ పదాలను ఉపయోగించి ప్రదర్శనలు ఇచ్చేవాణ్ని. ప్రేక్షకులు చూసి ఆశ్చర్యపోయేవారు. తెలుగు భాష అమ్మలాంటిది. మాతృభాషను ప్రతి ఒక్కరు ప్రేమించాలి, మాట్లాడి తీరాలి.

'సౌజన్య'ంతో..





స్థానిక సంస్థల్లో మహిళలు ప్రజాప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహిస్తున్నా పెత్తనం మొత్తం వారి భర్తలు, కుటుంబ సభ్యులదే. ఎలుకుర్తిహవేలీ సర్పంచి బీమగాని సౌజన్య మాత్రం అందుకు దూరం. ఎటువంటి కుటుంబ అండదండలు లేకుండా ఎన్నో సమస్యలున్న గ్రామాన్ని అన్ని రంగాల్లో ప్రగతిపథంలో తీసుకెళుతూ తోటి మహిళా ప్రజాప్రతినిధులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. జిల్లాలోనే అత్యధికంగా మరుగుదొడ్లను నిర్మించి రికార్డు సృష్టించడమేకాకుండా, రెండు సార్లు దేశ ప్రధాని మోదీ పాల్గొన్న సదస్సుకు హాజరై తన సత్తా చాటారు.

గ్రామాభివృద్ధిలో ఉత్తమ మహిళా సర్పంచిగా గుర్తింపు

న్యూస్‌టుడే, ఎలుకుర్తి హవేలీ(గీసుకొండ)

గీసుకొండ మండలం ఎలుకుర్తిహవేలీ సర్పంచిగా సౌజన్య గ్రామాభివృద్ధిలో ఎనలేని కృషి చేశారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో అప్పటి కలెక్టర్ కరుణ, ఆ తరువాత ఏర్పడిన గ్రామీణ జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ నుంచి డైనమిక్ సర్పంచిగా ప్రశంసలు అందుకున్నారు. 2013లో సౌజన్య సర్పంచిగా ఎన్నికయ్యారు. అంతకుముందు డ్వాక్రా సంఘాల్లో సభ్యురాలిగా ఉండేవారు. తెదేపాలో జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా పని చేసిన అనుభవం ఉంది. సర్పంచిగా ఎన్నికయ్యేనాటికి గ్రామంలో ఎన్నో సమస్యలు తిష్టవేశాయి. గంగదేవిపల్లి తరహాలో తమ గ్రామాన్ని కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శగ్రామంగా నిలపాలని కంకణం కట్టుకున్నారు.. కాని మండలంలోనే ఇది అతి పెద్ద గ్రామం. సుమారు 8వేల పైచిలుకు జనాభా ఉన్నారు. మొదట ఆమె ఇంటి పన్నులపై దృష్టిని సారించి గతేడాది నూరు శాతం వసూలు చేసి అధికారుల ప్రశంసలు పొందారు. నగదు రహిత సేవలతో ఏటీఎం కార్డులు ఉన్న వారితో స్వైప్ మిషన్ ద్వారా ఇంటి పన్నులను వసూలు చేశారు.

ఉమ్మడి జిల్లాలోనే అత్యధికంగా మరుగుదొడ్ల నిర్మాణం

ప్రధాని మోదీ ఇచ్చిన స్వచ్ఛభారత్ పిలుపు ఆమెలో ఉత్సాహం నింపింది. తన గ్రామాన్ని స్వచ్ఛతగా మార్చుకోవాలని నిశ్చయించింది. తాను సర్పంచి అయ్యేనాటికి గ్రామంలో సగం మందికిపైనే మరుగుదొడ్లు లేవు. పలు మార్లు గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులను చేశారు. గతేడాది 512 మరుగుదొడ్లను నిర్మించి వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే అత్యధికంగా మరుగుదొడ్లను నిర్మించి రికార్డును సృష్టించారు. తెల్లవారుజామున 5 గంటలకే ఆమె మేల్కొని పంచాయతీ సిబ్బందితో బహిర్భూమికి వెళ్లే ప్రదేశాల్లో డప్పుడు చప్పులు చేయించడం, ఈలలు వేయించడం వంటి పనులు చేపట్టారు. కొందరు ఇళ్లకు డ్వాక్రా మహిళలను తీసుకెళ్లి వారితో గులాబీ పూలు ఇప్పించడం వంటి పనులు చేశారు. అవమానంగా భావించి చివరికి అందరూ మరుగుదొడ్లను నిర్మించుకున్నారు. సర్పంచి పని తీరుకు ముగ్ధుడైన కలెక్టర్ ఏకంగా రూ. 20 లక్షలను అభివృద్ధి పనులకు మంజూరు చేశారు. ఇందులో రూ. 10 లక్షలతో సిమెంట్ రోడ్లు వేసుకోగా మరో రూ. 10 లక్షలతో గ్రామం మొత్తం ఎల్‌ఈడీ దీపాలను ఏర్పాటు చేశారు.



మొక్క నాటుతున్న శాసనమండలి ఛైర్మన్ స్వామిగౌడ్(పాత చిత్రం)

డ్వాక్రా సంఘానికి జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి

ఈమె సర్పంచిగా ఎన్నిక కాకముందు డ్వాక్రా సంఘాల్లో గ్రామైక్య సంఘానికి కోశాధికారిగా పని చేశారు. గ్రామంలోని స్వామిశరణం అయ్యప్ప సంఘం గతేడాది జాతీయ స్థాయిలో ద్వితీయ ఉత్తమ సంఘంగా అవార్డు గెల్చుకుని కేంద్ర మంత్రి ద్వారా ప్రోత్సాహకరంగా రూ. 5 లక్షలు నగదు బహుమతిని అందుకున్నారు. డ్వాక్రా సంఘాల మహిళలను ఒక్క తాటిమీదకు తీసుకొచ్చి గ్రామంలోని గుడుంబా, మద్యం గొలుసుదుకాణాలను అరికట్టారు. ప్రస్తుతం గ్రామంలో గుడుంబా మచ్చుకైనాకానరావడం లేదు.

పెద్ద గ్రామాలను పట్టించుకోకపోవడం సరికాదు

-బీమగాని సౌజన్య, ఎలుకుర్తిహవేలీ సర్పంచి

పెద్ద గ్రామాలను అభివృద్ధి చేయడం కష్టంతో కూడుకున్నపనని అధికారులు, ప్రజాప్రతినిధులు భావిస్తుంటారు. అందుకే చిన్న గ్రామాలను ఎంచుకుంటారు. పెద్ద గ్రామాలను పట్టించుకోరు. అది నా దృష్టిలో సరైంది కాదు. చిత్తశుద్ధితో పని చేస్తే తప్పకుండా ప్రజలు సహకరిస్తారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని ఆదర్శంగా నిలపడానికి కృషి చేస్తున్నా.

జాతీయ స్థాయి సదస్సులకు రెండు సార్లు ఆహ్వానం

కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో నిర్వహించిన రెండు సదస్సులకు ఈమెను ఆహ్వానించింది. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది మార్చి 8న గుజరాత్ రాష్ట్రంలోని అహమ్మదాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన సదస్సుకు వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచి నలుగురు మహిళా సర్పంచులు పాల్గొనే అవకాశం రాగా ఇందులో సౌజన్య ఒకరు. దేశ రాజధాని దిల్లీలో సెప్టెంబరు 10న నిర్వహించిన స్వచ్ఛ పురస్కార్ సదస్సుకు సౌజన్య హాజరయ్యారు.

మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు

గ్రామాభివృద్ధికి సర్పంచి సౌజన్య కృషి చూసి గీసుకొండ పోలీసులు ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. వారి సహకారంతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. దాతల ద్వారా పలు రకాల పుస్తకాలను సమకూర్చారు.

గ్రామానికి చెందిన మార్త రమేష్ హైదరాబాద్ నిమ్స్‌లో ఆర్ఎంవోగా పని చేస్తున్నారు. ఆయనను గ్రామాభివృద్ధిలో భాగస్వామిని చేసి సుమారుగా రూ. 2 లక్షల వరకు వెచ్చించి పాఠశాలలో విద్యార్థులకు బెంచీలు, బ్యాగులు, ట్రీగార్డులను సమకూర్చారు.

విశ్రాంత ఉపాధ్యాయుడు గుండ్ర చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మినీ బస్టాండు నిర్మాణం

గ్రామంలో చేపట్టిన అభివృద్ధిపై వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేశారు. త్వరలో కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

తడి చెత్త, పొడి చెత్తను ఏర్పాటుకు ట్రైసైకిళ్లను ఏర్పాట్లు చేశారు. గ్రామానికి చెందిన గోపు బాల్‌రెడ్డి తడి, పొడి చెత్తను సేకరించడానికి రూ.1.80 లక్షలు వెచ్చించి 2 వేల తడి, పొడి చెత్త డబ్బాలను ఇటీవల గ్రామానికి తీసుకొచ్చారు.

సాక్షర భారత్ కార్యక్రమం ద్వారా 80 శాతం మంది అక్షరాస్యతను సాధించారు.

బాలవికాస స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో శుద్ధిచేసిన తాగునీటిని ఏటీడబ్ల్యు (ఎనీ టైమ్ వాటర్) ద్వారా ప్రజలకు అందిస్తున్నారు.

ఎలుకుర్తిహవేలీ శివారు రాంచంద్రపురానికి స్థానికుల నుంచి సుమారుగా రూ. 3 లక్షలు విరాళాలు వసూలు చేసి కిలోమీటరు దూరం కంకర రోడ్డు వేయించారు.



తడి, పొడి చెత్త సేకరించే ట్రైసైకిల్‌ను పరిశీలిస్తున్న ప్రపంచ బ్యాంకు ప్రతినిధి హేమంత్ హస్లా

60 వేల మొక్కలు నాటించారు

హరితహారం కార్యక్రమంపై ఈమె గట్టి దృష్టి సారించారు. గ్రామస్థులందరిని బాగస్వాములను చేసి ఏకంగా సుమారు 60 వేల మొక్కలను నాటించారు. 'ఈనాడు' 'ఈటీవీ' ఆధ్వర్యంలో ఇంటికో పండ్ల మొక్కను పంపిణీ చేశారు. మండలి ఛైర్మన్ స్వామి గౌడ్‌ను గ్రామానికి ఆహ్వానించి ఆయన చేతుల మీదుగా గ్రామంలో మొక్కలు నాటించారు.

బాలికలు.. భళా!

టెన్నిస్-వాలీబాల్ క్రీడలో రాణిస్తున్న ఉప్పరపల్లి విద్యార్థినులు

నేషనల్ ఛాంపియన్‌గా నిలిచిన జట్టులో మనోళ్లు ఇద్దరు



ఉప్పరపల్లి పాఠశాలలో టెన్నిస్-వాలీబాల్ సాధనలో విద్యార్థినులు

న్యూస్‌టుడే, వర్ధన్నపేట రూరల్

వారు గ్రామీణ ప్రాంత పేద విద్యార్థినులు. చదివేది ప్రభుత్వ పాఠశాల.. అయినప్పటికీ వ్యాయామ ఉపాధ్యాయుడి సహకారంతో క్రీడల్లో విశేషంగా రాణిస్తున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నారు. టెన్నిస్-వాలీబాల్‌లో నైపుణ్యం ప్రదర్శిస్తూ పలు పతకాలు సొంతం చేసుకుంటున్నారు. ఇటీవల ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి టెన్నిస్-వాలీబాల్ పోటీల్లో తెలంగాణ జట్టు విశేషంగా రాణించి మొదటి స్థానం సంపాదించింది. ఈ జట్టులో వరంగల్ రూరల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఇద్దరు సభ్యులుగా ఉన్నారు. వారే అనుకావ్యాంజలి, వైష్ణవిలు. రాష్ట్ర స్థాయి జట్టుకు శిక్షకుడిగా ఉప్పరపల్లి పాఠశాలకు చెందిన పీఈటీ జలగం రఘువీర్ వ్యవహరించారు. ఆయన శిక్షణలోనే టెన్నిస్-వాలీబాల్ అండర్-14 విభాగంలో బాలికల రాష్ట్ర జట్టు గతంలో ఛాంపియన్‌గా నిలిచింది.

ఆడేదెలా అంటే..

వాలీబాల్, టెన్నిస్ ఆటల కలయికే టెన్నిస్-వాలీబాల్. ఈ రెండు క్రీడల నిబంధనలు టెన్నిస్-వాలీబాల్‌లో ఉంటాయి. గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు అనుకూలంగా ఉంటుంది. ఇందులో సింగిల్స్, డబుల్స్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. మ్యాచ్‌ను మూడు రౌండ్లలో నిర్వహిస్తారు. ఒక జట్టు మ్యాచ్ గెలవాలంటే సింగిల్స్, డబుల్స్, సింగిల్స్‌లో పోటీ పడి రెండింటిలో గెలిస్తే విజేతగా నిలుస్తుంది. వరుసగా సింగిల్స్, డబుల్స్.. రెండు గెలిచిన జట్టు మరో సింగిల్ మ్యాచ్ ఆడాల్సిన అవసరం లేదు. మొత్తం జట్టులో ఆరుగురు ఆటగాళ్లు ఉంటారు. నలుగురు ఆడుతారు. ఇద్దరు సబ్‌స్ట్యూట్‌గా ఉంటారు. చాలా తక్కువ ఖర్చుతో, తక్కువ వీస్తీర్ణంలో ఆడుకునే ఆట ఇది. వాలీబాల్ ఆడే విద్యార్థులు ఈ క్రీడలో రాణించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇటీవల జరిగిన టెన్నిస్-వాలీబాల్ జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ తరఫున పాల్గొని ఛాంపియన్‌గా నిలిచిన జట్టులో అనుకావ్యాంజలి, దాడి వైష్ణవిలు విశేష ప్రతిభ చూపి జట్టు గెలుపులో కీలకపాత్ర పోషించారు.

ప్రత్యేక శిక్షణ: జలగం రఘువీర్, వ్యాయామ ఉపాధ్యాయుడు, ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల

నిరంతరం సాధనతో పలువురు విద్యార్థులు వాలీబాల్‌లో జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో రాణిస్తూ పలు పతకాలు సాధిస్తున్నారు. వాలీబాల్ ఆడే క్రీడాకారులకు టెన్నిస్-వాలీబాల్ ఆడటం సులువుగా ఉంటుంది. పాఠశాలలో వాలీబాల్ క్రీడలో విద్యార్థులు బాగా రాణించే వారు. అదే స్ఫూర్తితో సాధన చేసి టెన్నిస్-వాలీబాల్ లోనూ రాణిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు విజేతగా నిలిచింది. జాతీయ స్థాయి జట్టుకు ప్రాతినిధ్యం వహించేలా క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నాం. అందుకోసం విద్యార్థులతో కఠోర సాధన చేయిస్తున్నాం.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..: -దాడి వైష్ణవి



మా అమ్మానాన్న, వ్యాయామ ఉపాధ్యాయుడు రఘువీర్ ప్రోత్సాహంతో వాలీబాల్, టెన్నిస్-వాలీబాల్ పోటీల్లో రాణిస్తున్నాం. ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నా. ఈ ఆట గురించి మొదటగా రఘువీర్ సార్ వివరించినప్పుడు కొంత ఇబ్బందిగా అనిపించింది. శిక్షణతో ఆటపై పట్టు సాధించాం. ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన టెన్నిస్-వాలీబాల్ క్రీడలో మొదటి స్థానంలో నిలిచాం. ఇదే స్ఫూర్తి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మంచి పేరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తాం.

కెప్టెన్‌గా వ్యవహరించా -అనుకావ్యంజలి



ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నా. టెన్నిస్-వాలీబాల్ వరంగల్ జట్టుకు, తెలంగాణ రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించా. పలు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపి బంగారు పతకం సాధించాం. వాలీబాల్‌లోనూ గత ఏడాది జగిత్యాల, మంచిర్యాలలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటాం. ఇటీవల భద్రాచలంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి, బెంగళూర్‌లో నిర్వహించే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాం.

అనుబంధం... అపురూపం..!

ప్రతి ఒక్కరికీ ఏదో ఒక వస్తువుపై మక్కువ ఉంటుంది. అది ఏ స్థాయిలో ఉంటుందంటే.. జీవితంలో అదే తమకు ముఖ్యమనే భావనతో ఉంటారు. ఇంట్లో ఏది పోయినా పట్టించుకోరు గానీ.. ఆ వస్తువు కనిపించకపోతే విలవిల్లాడిపోతారు. అలనాటి తీపిగుర్తులను పదిలంగా దాచుకొని ఆ వస్తువులను చూస్తూ తన్మయత్వం చెందేవారిలో ఓరుగల్లుకు చెందిన ప్రముఖులే ఉన్నారు. నేటి తరానికి కనిపించని ఎన్నో పురాతన వస్తువులను అపురూపంగా దాచుకుని వాటిపై తమ ప్రేమను చాటుకుంటున్నారు. వరంగల్ నగరానికి చెందిన ప్రముఖుల ఇళ్లలో ఉన్న కొన్ని వస్తువులివే..



ప్రియాతిప్రియమైన 'ప్రియ'

ఎంతో మక్కువతో 1976లో బజాజ్ ప్రియ స్కూటర్ కొన్నాను. దీన్ని 41 సంవత్సరాలుగా వాడుతున్నాను. ఈ వాహనాన్ని చూడగానే ఆనాటి జ్ఞాపకాలు గుర్తొస్తాయి. అందుకే ఇప్పటికీ వాహనాన్ని పదిలంగా దాచుకున్నానని అంటారు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత అంపశయ్య నవీన్.



ఆకాశవాణిపై అచెంచల ప్రేమ

మాజీ మంత్రి తక్కెళ్లపల్లి పురుషోత్తమరావుకు ఈ రేడియో ఎంతో ప్రీతిపాత్రం. తీరిక దొరికినప్పుడల్లా ఆకాశవాణిలో వచ్చే ఆపాత మధురాలను వింటూ తన్మయత్వం చెందుతారు. 1977లో ఈ రేడియో కొన్నట్లు ఆయన చెప్పారు.



నా పెద్ద కొడుకుకన్నా పెద్దది

ఈ గోడ గడియారాన్ని 1960లో తీసుకున్నాం. దీనికి కుంజీ ఇస్తే ఇప్పటికీ సక్రమంగానే పనిచేస్తోంది. కాలచక్రంలో ఎన్నో మార్పులు వచ్చినా నేను దీన్నే వినియోగిస్తున్నా. ఇంట్లో ఈ గడియారంలో సమయాన్ని చూడడంలో ఎంతో ఆనందం ఉంటుందని చెపుతారు నిట్ పూర్వ ఆచార్య పాండురంగారావు దంపతులు.

చిత్రాలు: ఆవుల సంపత్

ఎన్డీ దళ కమాండర్ రాంబాబు అరెస్ట్

విప్లవ సాహిత్యం, 5 బుల్లెట్లు స్వాధీనం



రాంబాబు అరెస్ట్ వివరాలు తెలియజేస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

బయ్యారం, న్యూస్‌టుడే: సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం దళ కమాండర్ సూర్నపాక భద్రయ్య అలియాస్ రాంబాబును అరెస్ట్‌చేసి కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. బయ్యారం పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటుచేసిన స్థానిక విలేకరుల సమావేశంలో ఎస్పీ ఎన్డీ దళ కమాండర్ రాంబాబు అరెస్ట్ వివరాలను వెల్లడించారు. బయ్యారం మండలం కోయగూడెం గ్రామానికి చెందిన సూర్నపాక భద్రయ్య ఆలియాస్ రాంబాబు, అతని భార్య రాధ అలియాస్ రాధక్కతో కలిసి పదేళ్ల కిందట ఆనాటి బయ్యారం ఏరియా దళ కమాండర్ జగ్గన్న దళంలో చేరారు. ఈక్రమంలో రాంబాబు భార్య రాధక్క రెండేళ్ల తర్వాత దళం నుంచి బయటకు వచ్చి జీవనం సాగిస్తుంది. రాంబాబు ఎన్డీదళంలో క్రమక్రమంగా ఎదుగుతూ బయ్యారం ఏరియా దళకమాండర్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఏడాది కాలంగా రాంబాబు ఎన్డీ పార్టీ పేరుతో గుత్తేదారులు, వ్యాపారుల నుంచి అనేక బలవంతపు వసూళ్లకు పాల్పడుతూ వస్తున్నాడు. కోయగూడెంలోని రాంబాబు ఇంట్లో శుక్రవారం ఎన్డీ దళకమాండర్లు అశోక్, రామన్నతో సమావేశం అవుతున్నారనే సమాచారంతో పోలీసులు రాంబాబు ఇంటిపై దాడులు చేశారని ఎస్పీ తెలిపారు. దళకమాండర్ అశోక్, రామన్న ఆయుధాలతో తప్పించుకొని పారిపోయారని, రాంబాబు పోలీసులకు దొరికాడని పేర్కొన్నారు. రాంబాబుకు చెందిన 8ఎంఎం తుపాకీని అశోక్ తీసుకొని పరారుకాగా రాంబాబు నుంచి 5 తుపాకీ గుండ్లు, విప్లవసాహిత్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. రాంబాబుపై 2015లో చుంచుబంధం తండాలో ఆయుధాలతో బెదిరింపు కేసు, 2017లో కిష్టాపురంలో సోమ్లా అనే సాధు పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని గుండు కొట్టించడంతోపాటు తుపాకీతో బెదిరించి ప్రజల నుంచి డబ్బులు వసూలుచేసిన ఘటనలో కేసులు ఉన్నాయన్నారు. రాంబాబుపై ఆమ్స్ యాక్ట్ కేసు నమోదుచేసి కోర్టుకు హాజరుపర్చినట్లు ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న తుపాకీ గుండ్లు, సాహిత్యం

అజ్ఞాత దళాలు లొంగిపోవాలి

ఎన్డీ పార్టీ ఇరువర్గాలకు చెందిన అజ్ఞాత దళాలు పోలీసులకు లొంగిపోవాలని ఎస్పీ కోరారు. తుపాకులతో సంచరించి అక్రమ వసూళ్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఎన్డీ పార్టీకి చెందిన అజ్ఞాత దళకమాండర్లు అశోక్, బండారు ఐలయ్య, పుల్లన్న ఈప్రాంతంలో సంచరిస్తున్నారని వారు వెంటనే పోలీసులకు లొంగిపోవాలని సూచించారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం ద్వారా పునరావాసం కల్పిస్తామన్నారు. సమావేశంలో ఏఎస్పీ డీఎస్పీ సీఐ వై.రమేష్, ఎస్సై రవీందర్ పాల్గొన్నారు.

అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా

పది మంది కూలీలకు గాయాలు



పంట పొలాల్లో బోల్తాపడిన ట్రాక్టర్

రామన్నగూడెం(నర్సింహులపేట), న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు అదుపుతప్పి ట్రాక్టర్ పంట పొలాల్లో బోల్తాపడి పది మంది కూలీలకు గాయాలైన సంఘటన నర్సింహులపేట మండలంలోని రామన్నగూడెం శివారు మూల మైసమ్మ సమీపంలో శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ...ముంగిమడుగు శివారు ఫకీరాతండా నుంచి ట్రాక్టర్‌లో కౌంసల్యాదేవిపల్లి శివారు ఆకేరు వాగు నుంచి ఇసుకను తీసుకొచ్చేందుకు అదే తండాకు చెందిన పది మంది కూలీలతో బయలుదేరారు. రామన్నగూడెం శివారు మూలమైసమ్మ మూలమలుపు సమీపంలో ట్రాక్టరు అదుపు తప్పి రోడ్డుకు కుడివైపున ఉన్న పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తాపడింది. ఇసుక పోసేందుకు అందులో కూలి పనుల కోసం వెళుతున్న పది మందికి గాయాలయ్యాయి. అందులో లూనావత్ హేమా, లూనావత్ వెంకన్న, భూక్య వీరన్నలకు తీవ్ర గాయాలవడంతో స్థానికులు చికిత్స కోసం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. తెల్లవారుజామున ప్రమాదం జరగడంతో గ్రామస్థులు పెద్దఎత్తున సంఘటన స్థలానికి తరలివచ్చారు.

రూ.10 నోట్లు ఎరవేసి నగదు, బంగారం బ్యాగు చోరీ

పట్టపగలు వరంగల్ బస్టాండు వద్ద ఘటన

గిర్మాజీపేట, న్యూస్‌టుడే: పది రూపాయల నోట్లను కారు వద్ద వెదజల్లి.. ఆ నోట్లు మీవే.. కింద పడ్డాయని ఎదుటి వ్యక్తి దృష్టిని మళ్లించి పెద్ద మొత్తంలో దోపిడీలకు పాల్పడుతున్న ముఠా నగరంలో నేరాలకు పాల్పడుతోంది. వరంగల్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శనివారం నాటకీయంగా కారులో ఉన్న ఓ మహిళను మోసగించి రూ.లక్ష నగదు, రూ.లక్ష విలువైన బంగారం ఉన్న బ్యాగుతో గుర్తుతెలియని వ్యక్తులు పరారయ్యారు. పట్టపగలు జరిగిన ఈ సంఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని గొర్రెకుంట అపర్ణకాలనీకి చెందిన ముసికె రవీందర్ సివిల్ పనులు చేసే గుత్తేదారుగా ఖమ్మంలో ఉంటున్నారు. శనివారం భార్య రాధతో కలిసితో వరంగల్ వచ్చిన ఆయన రైల్వేస్టేషన్ రోడ్డులోని ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీలోని బంగారం నెక్లెస్‌ను విడిపించుకొని కారులో వరంగల్ బస్టాండ్‌కు వచ్చారు. భార్యను కారులోనే కూర్చోమని చెప్పి ఖమ్మంలోని తాను చేపట్టిన భవనానికి నూనె డ్రమ్మును పంపే పనిపై ఆయన వెళ్లారు. ఈలోగా గుర్తుతెలియని వ్యక్తి కారులో కూర్చొన్న రాధ వద్దకు వచ్చి కింద పది రూపాయల నోట్లు పడ్డాయి. మీవేనా.. అని అడగ్గా ఆమె కారులో నగదు, బంగారంతో ఉన్న బ్యాగును వదిలేసి పది రూపాయల నోట్ల కోసం కిందకు దిగారు. అదే సమయంలో ఆ వ్యక్తి కారులోని బ్యాగును అందుకుని పరారయ్యాడు. రూ.10 నోట్లు తీసుకుని కారులో కూర్చున్న రాధకు బ్యాగు కనిపించకపోవడంతో లబోదిబోమంటూ భర్త కోసం కేకలు వేసింది. ఈలోగా భర్త అక్కడికి వచ్చారు. అపహరణకు గురైన బ్యాగులో రూ.లక్ష నగదు, మూడున్నర తులాల బంగారు నెక్లెస్, డైమండ్ రింగ్, మూడు బ్యాంకు చెక్కుబుక్కులు ఉన్నాయని బాధితుడు రవీందర్ తెలిపారు. పోలీసులకు ఫిర్యాదుచేయగా ఇంతేజార్‌గంజ్ సీఐ సుంకరి రవికుమార్, ఎస్సై వెంకటకృష్ణ, క్రైం సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. బస్టాండ్‌లోని సీసీకెమెరాల ఫుటేజీలను పరిశీలించనున్నట్లు సీఐ చెప్పారు.



బాధితురాలి నుంచి వివరాలు సేకరిస్తున్న ఇంతేజార్‌గంజ్ ఎస్సై వెంకటకృష్ణ

ఇది రెండో సంఘటన..

వరంగల్ ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో ఇలా జరగడం ఇది రెండోసారి. గత నెలలో శివనగర్‌కు చెందిన వ్యాపారి బస్టాండ్‌లో కారులో కూర్చుని ఉండగా పది రూపాయల నోట్లు వెదజల్లిన గుర్తుతెలియని వ్యక్తులు అతని దృష్టి మళ్లించి అతని చేతిలోని రూ.1.50 లక్షల నగదున్న బ్యాగును దోచుకున్నారు. ఈ సంఘటన తర్వాత కొద్దిరోజులు పోలీసులు నిఘా పెట్టినా మళ్లీ దృష్టి మరల్చి చోరీలకు పాల్పడడం స్థానికంగా సంచలనం సృష్టించింది. వరంగల్ బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంతాలు నిత్యం సందడిగా ఉంటాయి. ఎక్కడెక్కడి నుంచో వచ్చేవారిపై నిఘా పెట్టడంలో, స్థానికంగా పోలీసు భద్రతను పెంచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్లాస్టిక్ సంచుల అమ్మకాలపై కొరడా

రూ.70 వేల జరిమానా వసూలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలో నిషేధిత ప్లాస్టిక్ సంచుల అమ్మకాలపై గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ప్రజా ఆరోగ్య విభాగానికి చెందిన అధికారులు కొరడా ఝుళిపించారు. వ్యాపారుల నుంచి రూ.70 వేల జరిమానా వసూలు చేశారు. శనివారం ఉదయం కార్పొరేషన్ ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. హన్మకొండ ప్రాంతంలోని తిరుమల జంక్షన్, వరంగల్ ప్రాంతంలో పిన్నవారివీధిలో ప్లాస్టిక్ సంచులు విక్రయిస్తున్న హోల్‌సేల్ దుకాణాల్లో తనిఖీలు చేశారు. బాలాజీ స్వీట్స్‌కు రూ.15 వేలు, పిన్నవారివీధిలోని జార్జ్ ప్లాస్టిక్ కవర్ దుకాణానికి రూ.15 వేలు, నవకార్ దుకాణ యజమానికి రూ.15 వేలు, సుధా ప్లాస్టిక్ దుకాణం వారికి రూ.10 వేలు, కార్తికేయ షాపునకు రూ.10 వేలు, తోట బుచ్చిలింగం దుకాణానికి రూ.5 వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్ సంచులను విక్రయస్తే చర్యలు తీసుకుంటామని, ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
సైజ్ జీరో (ఉ.7:30)
అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 01:30, సా.06:30, రా.8:30)
ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
డా.ఈటీవీ (ఉ.09:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
అందరికి ఆరోగ్యం (మ.3:00)
అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పేదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు: హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి


ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: **శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 0, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, **శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 0, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.



తరలివచ్చిన భక్తులు
తనివితీరా మొక్కులు

న్యూస్‌టుడే, మేడారం(మంగపేట)

మేడారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకునేందుకు శనివారం భక్తులు తరలివచ్చారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చి తల్లులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వన దేవతలకు చీరె, సారె, బంగారం, పసుపు, కుంకుమ, గాజులు, ఒడి బియ్యం సమర్పించారు. భక్తులు ఎత్తుబెల్లాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.



సారలమ్మకు చీరె సమర్పిస్తూ...



సారలమ్మ అమ్మవారికి మొక్కుతున్న దంపతులు





తల్లుల సన్నిధిలో గంటకొడుతున్న భక్తులు



బంగారంతో అమ్మల దర్శనానికి వస్తూ...



సమ్మక్కతల్లి గద్దె వద్ద సెల్ఫీ దిగుతున్న ఓ కుటుంబం



సమ్మక్కతల్లి గద్దె వద్ద మేకపోతుతో మొక్కులు చెల్లిస్తూ...



దర్శనానికి వస్తున్న మహిళలు




జంపన్నవాగువద్ద మహిళల పూజలు

భక్తుల మన్ననలు చూరగొనాలి

మేడారం, న్యూస్‌టుడే: జయశంకర్ జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క, సారలమ్మ దేవతల దర్శనాలకు వచ్చే భక్తులకు సమర్థవంత సేవలందించి వారి మన్ననలు చూరగొనాలని తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ విజిలెన్స్ అధికారి వెంకటేశ్వర్‌రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్యనారాయణ తెలిపారు. మేడారంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శనివారం వరంగల్, కరీంనగర్ పూర్వ జిల్లాలకు చెందిన ఆర్ఎంలు, డిపో మేనేజర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన వెంకటేశ్వర్‌రావు, సత్యనారాయణలు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత వెంటనే జరిగిన 2016 జాతరలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా 3600 బస్సులను తిప్పగలిగామన్నారు. గత అనుభావాల స్ఫూర్తితో ఈ సారి జాతరలో కూడా భక్తులకు మెరుగైన సేలందించేందుకు అధికారులందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలనుంచి వచ్చే భక్తులందరికీ తాగునీరు, విశ్రాంతి పొందే అవకాశాలు కల్పించాలన్నారు. మూడు రోజుల్లో తీసుకొచ్చే భక్తులందరిని ఒకే రోజు తీసుకువెళ్లడంలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించాలన్నారు. ఆర్టీసీ నుంచి నాణ్యమైన సేవలు పొందేందుకు ప్రభుత్వం రూ. 2.48 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులను సద్వినియోగం చేసుకుని జాతర విజయవంతంలో భాగస్వాములు కావాలని చెప్పారు. సమావేశంలో ఆర్ఎంలు రణధీర్, సూర్యకిరణ్, శివకుమార్, చంద్రశేఖర్‌రావు, కేఎస్ఎస్ ఖాన్, రాజేంద్రప్రసాద్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈడీ సత్యనారాయణ



హాయ్! బుజ్జీ!!



బాబోయ్... బాంబ్ సైక్లోన్!

అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలోమీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్న మాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే

– సిసిరో

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం... వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ... అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే? మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి... ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!

చూడండి చెయ్యండి



చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!



కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు



1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.



2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.



3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

- **పి.గోవిందరెడ్డి,** ఇంటర్, బద్వేల్, కడపజిల్లా



జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, ధృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శావైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

- **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్

జవాబు: సుడోకు

3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

పోలీసు సిబ్బంది సమస్యలు సత్వరమే పరిష్కరిస్తాం

జిల్లా ఎస్పీ భాస్కరన్


ఎస్పీ భాస్కరన్

భూపాలపల్లి క్రైం, న్యూస్‌టుడే: పోలీసు కానిస్టేబుళ్లు, హోంగార్డుల సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే సత్వరమే పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ ఆర్. భాస్కరన్ తెలిపారు. శనివారం స్థానిక జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో కానిస్టేబుళ్లు, హోంగార్డులతో పోలీసు దర్బార్ నిర్వహించారు. పోలీసు సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొన్నింటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు అప్పుడే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసుశాఖ పరంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు సిబ్బందికి రివార్డులు అందజేస్తామని తెలిపారు. అందుకోసం అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో డీఎస్పీ, ఆర్ఐలు సభ్యులుగా కమిటీ ఉంటుందన్నారు. రానున్న మేడారం జాతరలో పోలీసు శాఖ సేవలు బాధ్యతాయుతంగా అందించాలన్నారు. కీలకపాత్రను పోషించాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ రాజమహేంద్రనాయక్, డీఎస్పీ కిరణ్‌కుమార్, సూపరిండెంటెండ్ శ్రీనివాస్, అరుణ్ కుమార్, స్వామి తదితరులు పాల్గొన్నారు.


హాజరైన పోలీసు సిబ్బంది

నూతన కార్యాలయ స్థల పరిశీలన

భూపాలపల్లి క్రైం, న్యూస్‌టుడే: భూపాలపల్లిలో నూతనంగా నిర్మించబోయే జిల్లా ఎస్పీ కార్యాలయ స్థలాన్ని శనివారం ఎస్పీ ఆర్. భాస్కరన్ పరిశీలించారు. స్థానిక జవహర్ నగర్ కాలనీ వెనకాల, సింగరేణి ఎంవీటీసీ పక్కన నూతనంగా జిల్లా అధునాతన ఎస్పీ కార్యాలయాన్ని నిర్మిస్తున్నారు. ఆ ప్రాంతంలో ఉన్న చెట్లను తొలగించి భూమి చదును చేస్తున్నారు. త్వరలోనే నిర్మాణపు పనులు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఎస్పీ పరిశీలించారు. పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అడిషనల్ ఎస్పీ రాజమహేంద్రనాయక్, డీఎస్పీ కిరణ్‌కుమార్, సీఐ వేణు ఉన్నారు.

నలుగురి ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల సస్పెన్షన్

చిట్యాల, న్యూస్‌టుడే: మండలంలోని ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు నలుగురిని సస్పెండ్ చేస్తూ భూపాలపల్లి డీఆర్‌డీవో చంద్రమౌళి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తిర్మలాపురం, జడలపేట, నైన్‌పాక, టేకుమట్ల మండలం వెంకట్రావ్‌పల్లి (బి) చెందిన క్షేత్ర సహాయకులు కంచెర్ల శ్రీనివాస్, బండారి అర్జున్, దాసారపు అనిల్, చంద్రయ్య విధుల్లో నిర్లక్ష్యంతో పాటు, కూలీలకు పని కల్పించకపోవడంతో సస్పెండ్ చేస్తూ డీఆర్‌డీవో ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో త్రివిక్రమరావు తెలిపారు.

నాపాక గుడి సందర్శన


ఆలయాన్ని సందర్శించిన సింగరేణి జీఎం, అధికారులు

నైన్‌పాక (చిట్యాల), న్యూస్‌టుడే: మండలంలోని నైన్‌పాక సర్వతోభద్ర దేవస్థానాన్ని సాయంత్రం భూపాలపల్లి సింగరేణి ఎస్వో 2 జీఎం పద్మనాభరెడ్డి సందర్శించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో కమ్యునిటీ హాల్‌ను నిర్మించేందుకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట సింగరేణి అధికారులు కిషన్‌రావు, రాజేంద్రకుమార్, బాలురాజు, శివకుమార్, భూపాలపల్లి నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ బండారి సంపూర్ణ ఉన్నారు.

రబీ పంటకు పూర్తిగా నీరందించాలి

భూపాలపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు మండలాల్లో గడిచిన ఖరీఫ్ సీజన్‌లో పత్తి పంటకు గులాబీ పురుగు చేరి నష్టం చేసిందని, వరి, మొక్కజొన్న పంటలకు తెగుళ్లు సోకాయని, రైతులు అప్పుల బారిన పడ్డారని వైకాపా జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రబీ సీజన్‌లోనైనా సాగు చేసుకున్న పంటలకు పూర్తిగా నీరందించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలోని భీంఘన్‌పూర్, లక్నవరం, రామప్ప, గణపురం చెరువుల్లోకి గోదావరి నీటిని సరఫరా చేయాలన్నారు. ఎస్ఆర్ఎస్పీ కాలువల నీటిని రైతులకు అందించాలన్నారు. నాయకులు మహేందర్, రాజు, రవీందర్, ప్రవీణ్, నారాయణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు నిధులు మంజూరు

స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

రేగొండ, న్యూస్‌టుడే: మండలంలోని నాలుగు గ్రామాల మధ్య బీటీ రోడ్డు వేయటం కోసం రూ. 5.50 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి తెలిపారు. మండలంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగ్గయ్యపేట నుంచి రామగుండాలపల్లి మీదుగా చెన్నాపురం వరకు రూ. 3.40 కోట్లు, దుంపిల్లపల్లి నుంచి పోచంపల్లి వరకు బీటీ రోడ్డు వేయడానికి రూ. 2.10 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. అదే విధంగా రంగయ్యపల్లి నుంచి దమ్మన్నపేట వరకు, నారాయణపురం నుంచి భూపాలపల్లి-పరకాల ప్రధాన రోడ్డు వరకు బీటీ రోడ్డు వేయటం కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. గ్రామాల్లోని అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం త్వరలోనే మరిన్ని నిధులు మంజూరు చేస్తానన్నారు. మండల అధ్యక్షుడు ఉమేశ్‌గౌడ్, జిల్లా, మండల నేతలు భిక్షపతి, రాజేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న మధుసూదనాచారి

విద్యుత్తు కేంద్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపాలి

సమీక్ష సమావేశంలో సీఎండీ శ్రీధర్

గోదావరిఖని, న్యూస్‌టుడే: సింగరేణి విద్యుత్తు కేంద్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలోకి తీసుకువచ్చే విధంగా ఉత్పత్తి చేపట్టాలని సీఎండీ ఎన్. శ్రీధర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో శనివారం జైపూర్ విద్యుత్తు కేంద్రం అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు దేశంలో నాలుగో స్థానానికి చేరుకున్న కేంద్రాన్ని మొదటి స్థానంలోకి తీసుకువెళ్లే విధంగా అత్యుత్తమ పీఎల్ఎఫ్ సాధించేందుకు ప్రయత్నించాలని సూచించారు. డిసెంబరు నెలలో మొదటి యూనిట్ 100 శాతం పీఎల్ఎఫ్ సాధించగా, రెండో యూనిట్ 99 శాతం పీఎల్ఎఫ్ నమోదు చేసుకోవడం అభినందనీయమన్నారు. డిసెంబరులో మొత్తం 99.5 శాతం పీఎల్ఎఫ్‌తో విద్యుత్తు ఉత్పత్తిలోనే అగ్రగామిగా నిలుస్తున్న జైపూర్ సింగరేణి విద్యుత్తు కేంద్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. 9 నెలల్లో 90 శాతం పీఎల్ఎఫ్ సాధించిన జైపూర్ విద్యుత్తు కేంద్రం రానున్న మూడు నెలల్లో కూడా అదే సామర్థ్యంతో పని చేసి మొదటి స్థానానికి చేరుకోవాలన్నారు. ఇప్పటివరకు 10,658 మిలియన్ యూనిట్ల విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వానికి సరఫరా చేసినట్లు, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు అందించటంలో సింగరేణి భాగస్వామి కావటం ఆనందంగా ఉందని సీఎండీ పేర్కొన్నారు. సమావేశంలో సింగరేణి ఇంజినీరింగ్ సంచాలకులు శంకర్, ముఖ్య సమన్వయకర్త లక్ష్మీనారాయణ, ఈడీ సంజయ్‌కుమార్‌సూర్, చీఫ్ ఆపరేషన్ జె.ఎన్.సింగ్, జీఎం బి.రాజేష్, నరసింహమూర్తి, సివిల్ జీఎం వసంతకుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి జంతు గణనకు ఏర్పాట్లు చేపట్టాలి

ఎఫ్‌డీవో సారయ్య


మాట్లాడుతున్న సారయ్య

భూపాలపల్లి, న్యూస్‌టుడే: ఈ నెల 22 నుంచి 29 వరకు దేశ వ్యాప్తంగా చేపట్టే జంతు గణనకు అటవీ సిబ్బంది ఆదివారం నుంచి అటవీ బీట్‌ల వారీగా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని భూపాలపల్లి డివిజన్ ఎఫ్‌డీవో సారయ్య తెలిపారు. శనివారం జిల్లాలోని అటవీ కాంప్లెక్స్ లో భూపాలపల్లి డివిజన్ అటవీ అధికారులకు జంతు గణనపై అవగాహన సదస్సు నిర్వహించారు. వారం రోజుల పాటు జరిగే జంతు గణనపై పూర్తిగా శాస్త్రీయమైన విధానంతో ప్రత్యేక పరికరాల ద్వారా చేపట్టాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి జంతు గణన దేశ వ్యాప్తంగా జరుగుతుందన్నారు. ఈ నెల 7వ తేదీ నుంచే బీట్‌లలో ప్రత్యేకంగా రెండు కిలోమీటర్ల పొడవు, మీటరు వెడల్పుతో నడిచి వెళ్లడానికి దారి ఏర్పాటు చేసుకోవాలన్నారు. దారి మధ్యలో ముళ్లపొదలు ఉంటే వాటిని తొలగించుకుంటూ, రెండు కిలోమీటర్ల పొడవులో ఎన్ని పెద్ద వృక్షాలు ఉన్నాయనే విషయాలను తెలుసుకోవాలన్నారు. ఇందులో జంతువులను గుర్తించాలన్నారు. రేంజి అధికారి పర్యవేక్షణలో జరిగే ఈ ప్రక్రియలో సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, అసిస్టెంట్ బీట్ అధికారులు పాల్గొన్నాలన్నారు. ఈ సారి జంతువుల లెక్క పక్కాగా సేకరించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సాంకేతిక పద్ధతులను పాటిస్తుందన్నారు. సమావేశంలో రేంజి అధికారులు భిక్షపతి, రాధిక, ఇక్రమోద్దీన్, డీఆర్‌వోలు, సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

సీఎం వాగ్దానాల అమలుకు దశలవారీ ఆందోళనలు

గోదావరిఖని, న్యూస్‌టుడే: సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఈ నెల 11 నుంచి దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఏఐటీయూసీ నాయకులు వై.గట్టయ్య తెలిపారు. శనివారం ఆయన గోదావరిఖనిలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తింపు ఎన్నికలకు ముందు, ఎన్నికల్లో గెలిచిన తర్వాత కార్మికులకు అనేక హామీలు ఇచ్చారని, వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం ఎన్నికలు ముగిసి మూడు నెలలైనా ఎలాంటి కదలిక లేదన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత కార్మికులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో వారసత్వ ఉద్యోగాతో పాటు సొంతింటికి రూ.10 లక్షలు వడ్డీ లేని రుణం అందజేస్తామని ప్రకటించిన ఆయన ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. దీనిపై ఈనెల 11న అన్ని గనులు, విభాగాల వద్ద ధర్నా కార్యక్రమాలు చేపడతామన్నారు. అదే విధంగా 17న జీఎం కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇంకా కమిటీలు వేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న గుర్తింపు సంఘం మాటలకు కార్మికులు మోసపోయారన్నారు. ఆరో వేతన సవరణ ఒప్పంద సమయంలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు సీఎంపీఎఫ్ నుంచి కొంత మందికి ఇంకా బకాయిలు రాలేదని, వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఎల్లయ్య, జాకబ్, రాజరత్నం, మల్లయ్య, రవీందర్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం

గోదావరిఖని, న్యూస్‌టుడే: సింగరేణి మేడిపల్లి ఓసీపీలో పని చేసే మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారులు రఘు, సంపత్‌లను అధికారులు, తోటి ఉద్యోగులు శనివారం ప్రాజెక్టు ఆవరణలో సన్మానించారు. ఇటీవల బెల్లంపల్లిలో నిర్వహించిన తెలంగాణ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన వారిని శాలువలతో సత్కరించి జాతీయ స్థాయిలోనూ పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గని మేనేజర్ గోవిందరావు, రక్షణ అధికారి శ్రీపతి, సీఎంవోఏఐ నాయకులు శ్రీనివాస్, సర్వే అధికారి రాఘవేందర్‌రావు, సుజీత్, కార్మిక నాయకులు దామోదర్, శ్రీనివాసగౌడ్, భగవాన్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అమ్మ వారికి వడ్డాణం బహూకరణ

కాళేశ్వరం, న్యూస్‌టుడే: పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం అనుబంధ ఆలయంలో కొలువై ఉన్న శుభానందదేవికి బంగారు వడ్డాణం అమరనుంది. 300 గ్రాముల బంగారంతో సుమారు రూ. 11 లక్షల విలువ గల వడ్డాణాన్ని కన్నెపల్లి పంపుహౌజ్ పనులు చేస్తున్న ఎమ్మార్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మహేశ్వర్‌రెడ్డి బహూకరించనున్నారు. శనివారం హైద్రాబాద్‌లో కార్యనిర్వహణాధికారి బుర్రి శ్రీనివాస్, అర్చకులు కృష్ణమూర్తిశర్మ, ఫణిశర్మ సమక్షంలో నగలు దుకాణంలో వడ్డాణం తయారుచేసేందుకు ఆర్డర్ ఇచ్చారు.

'భూ నిర్వాసితులపై ఇంత నిర్లక్ష్యమా!'

యైటింక్లయిన్‌కాలనీ, న్యూస్‌టుడే: సింగరేణి భూ నిర్వాసితుల పట్ల మంథని ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పెద్దంపేట సర్పంచి తోట చంద్రయ్య, నాయకుడు కాసిపేట శ్రీనివాస్ అన్నారు. శనివారం కాలనీలో వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో భూములు, ఇళ్లు కోల్పోయి నష్ట పరిహారం కోరుతున్న వారికి అండగా నిలవాల్సిన ఎమ్మెల్యే, యాజమాన్యానికి వత్తాసు పలికేలా కేవలం రూ. 5.90 లక్షలు ఇప్పిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పక్కనున్న నీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం ఎకరాకు రూ.8.50 లక్షలు చెల్లిస్తుండగా సింగరేణి భూ నిర్వాసితులకు రూ.2 లక్షలు తక్కువగా చెల్లించడం ఏం న్యాయమన్నారు. గ్రామస్థుల పక్షాన నిలిచిన మాజీ మంత్రి శ్రీధర్‌బాబును దూషిస్తున్నారని, ఈ విషయంలో ఎమ్మెల్యే వైఖరి మారాలన్నారు. సమావేశంలో రాజేందర్, కృష్ణస్వామి, చంద్రమౌళి, రాజు, నాగరాజు, శ్రీను, వైకుంఠం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్టంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్‌పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ
డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూధన్
సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్

5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలిసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్

6. ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ దిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
డి) పై ముగ్గురూ

8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)



ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
ఎ) 10.93% బి) 12.93%
సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్‌హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
ఎ) ముంబయి బి) బెంగళూరు
సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
ఎ) 12.73% బి) 16.73%
సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
ఎ) దిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగా వాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్రప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్టీలకు రూ. 50 వేలు, ఎస్సీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.

All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)

Eg: He has taken poison to commit suicide.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.



'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, <u>but</u> he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of <u>no more</u> than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంకు సాధిద్దాం

స్వచ్ఛత యాప్, సిటిజన్ ఫీడ్‌బ్యాక్‌పై అవగాహన

ఇన్‌ఛార్జి కమిషనర్ నాగేశ్వర్

కార్పొరేషన్, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్-2018 పోటీలో వరంగల్ కార్పొరేషన్ ఉత్తమ ర్యాంకు సాధించేలా కృషి చేద్దాం. స్వచ్ఛత యాప్ డౌన్‌లోడు, సిటిజన్ ఫీడ్ బ్యాక్‌పై వరంగల్ మహా నగర ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని వింగ్ అధికారులను వరంగల్ మహా నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ నాగేశ్వర్ కోరారు. శనివారం తన ఛాంబర్లో స్వచ్ఛ సర్వేక్షణ్ సన్నద్ధతపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా 4041 నగరాలు పోటీలో ఉన్నాయని, గతేడాదిలో 23వ ర్యాంకు సాధించాం. ఈసారి టాప్-10లో ఉండాలని చెప్పారు. ఇదీ సాధ్యం కావాలంటే ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. స్వచ్ఛత యాప్, సిటిజన్ ఫీడ్‌బ్యాక్ ఎక్కువగా చేయాలన్నారు. అన్ని విభాగాల వింగ్ అధికారులు బాధ్యతగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. స్వచ్ఛత యాప్‌కు వచ్చే పారిశుద్ధ్య సమస్యలను తొందరగా పరిష్కరించేందుకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు దృష్టి సారించాలన్నారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్ కోసం 1969 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోనుచేసేలా విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.

వింగ్ అధికారులు బృందాలుగా ఏర్పడి బల్దియా కంప్యూటర్ విభాగం సిబ్బంది సహకారంతో ఈనెల 8వ తేదీ నుంచి నగరంలోని అన్ని కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈనెల 12వ తేదీలోగా సిటిజన్ ఫీడ్‌బ్యాక్ ముగుస్తుందన్నారు. సమావేశంలో ఉప కమిషనర్ బ్రహ్మయ్య, ఎస్ఈ శివరాజు, సిటీప్లానర్ శ్యాంకుమార్, సీహెచ్‌వో సునీత, టీవో శాంతికుమార్, ఈఈ భిక్షపతి, ఏసీపీలో సాంబయ్య, మహిపాల్‌రెడ్డి, ఆర్వో అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల బాట..

స్వచ్ఛత యాప్ డౌన్‌లోడు, సిటిజన్ ఫీడ్‌బ్యాక్ కోసం 1969 నంబరుకు మిస్డ్‌కాల్ చేయడం తదితర అంశాల్లో మహా నగర ప్రజలను భాగస్వాములు చేసేందుకు ఈనెల 8 నుంచి గ్రేటర్ సిబ్బంది కాలనీలు, కళాశాలల బాట పట్టనున్నారు. టౌన్‌ప్లానింగ్, పన్నులు, ఇంజినీరింగ్, ప్రజా ఆరోగ్యం, సాధారణ పరిపాలన విభాగాల ఉద్యోగులకు స్వచ్ఛత యాప్, సిటిజన్ ఫీడ్‌బ్యాక్ అంశాలపై సాంకేతిక నిపుణులు శనివారం సాయంత్రం ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడ్డి, డిజిటల్ ఇంజినీర్ సురేశ్ పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎఫ్‌వో జీవీ నారాయణరావు మాట్లాడుతూ జైపూర్ నగరం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. రానున్న రోజుల్లో ఓరుగల్లు మహా నగరం పేరుగాంచుతుందని వివరించారు. సమావేశంలో శానిటరీ సూపర్‌వైజర్లు సుధాకర్, సురేందర్, అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.


యాప్‌పై అవగాహన కల్పిస్తున్న సాంకేతిక నిపుణుడు

మార్కెట్ పల్లి యార్డులో లొల్లి


తూకాలు నిలిపివేసి ఆందోళన చేస్తున్న మహిళా కూలీలు

వరంగల్ మార్కెట్, న్యూస్‌టుడే: ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పల్లి యార్డులో చాటావాలా (మహిళా కూలీ)ల తీరు శనివారం వివాదాస్పదంగా మారింది. పల్లియార్డుకు సరకు తెచ్చిన రైతుల నుంచి వీరు పల్లికాయలు అడిగి తీసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అయితే కొందరు మహిళలు అడుక్కునే సాకుతో మరింత ఎక్కువగా పల్లికాయలను ఎత్తుకెళుతున్నారనే ఫిర్యాదు మేరకు మార్కెట్ కార్యదర్శి పొలెపాక నిర్మల రంగంలోకి దిగారు. మహిళా కూలీల వద్ద పల్లికాయలు కనిపిస్తే వారిని తన వద్దకు తీసుకురావాలని మార్కెట్ సెక్యూరిటీ సిబ్బందిని ఆదేశించారు. దీంతో సెక్యూరిటీ సిబ్బంది మార్కెట్ పల్లి యార్డు పరిసరాల్లో పల్లికాయలతో కనిపించినవారిని పట్టుకున్నారు. దీంతో ఆందోళనకు దిగిన కూలీలు తూకాలు మానేసి ఒకచోటికి చేరుకున్నారు. మార్కెట్ కార్యదర్శి నిర్మల, గ్రేడ్-2 కార్యదర్శి జగన్ పల్లియార్డుకు చేరుకుని రైతులతో మాట్లాడారు. ధానం, ధర్మం అన్నా ఎవరికీ పల్లికాయలు ఇవొద్దని చెప్పారు. అదే సమయంలో కూలీలతోనూ కార్యదర్శి మాట్లాడారు. ఇకపై రైతుల నుంచి సరకు తీసుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల నుంచి అప్పటికే తీసుకున్న పల్లికాయలతో పాటు బలవంతంగా తీసుకున్న సరకును మార్కెట్ అధికారులు మహిళల నుంచి స్వాధీనం చేసుకున్నారు.

ఈనాడు-ఈటీవీ తెలంగాణ ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి 5, 2018 విజేతలు

1. ఈ. స్రవంతి, మంచిర్యాల; 2. కల్పన. భూపాలపల్లి; 3. జి. రుచిత, కోతిరాంపూర్, కరీంనగర్; 4. ప్రియాంక, తలమడుగు, ఆదిలాబాద్; 5. టి. అశ్విని, ఛత్రినాక, హైదరాబాద్; 6. పి. సబిత, రామాంతపూర్, హైదరాబాద్, 7. ఎం. భువనేశ్వరి, అంబర్‌పేట్, హైదరాబాద్, 8. జె. దుర్గాభవాని, గోదావరిఖని; 9. టి. వనజాత, నకిరేకల్, నల్గొండ; 10. శారదారాణి, ఖమ్మం. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.

ముద్దబంతి విరిసింది.. చేను మురిసింది

జనగామ జిల్లా చిల్పూర్ మండలం చిన్న పెండ్యాలలో సంక్రాంతి పండుగ కోసం కొందరు రైతులు సాగు చేస్తున్న ముద్దబంతి పూలు విరగబూశాయి. దీంతో పుడమి కొత్త అందాలు సంతరించుకుంది. చేను చూపరులను ఆకట్టుకుంటోంది.

– న్యూస్‌టుడే, చిల్పూర్


చేనులో విరగబూసిన ముద్దబంతి పూలు

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో

మంచి వక్తగా మారండి!

Become a Dynamic Speaker

చక్కటి హావ భావాలతో, భావ వ్యక్తీకరణతో వేదికపైనుండి మాట్లాడే ధైర్యం, నిముషాలలో అందరినీ ఆకట్టుకోగలిగే నేర్పు, నైపుణ్యం సంపాదించాలనుకుంటే రెండు రోజుల ప్రాక్టికల్ పబ్లిక్ స్పీకింగ్ కోర్సులో శిక్షణ పొంది మంచి వక్తగా, బెస్ట్ కమ్యూనికేటర్‌గా మారి అందరి మన్ననలను పొందండి.

మీరు ఉత్తమ మేనేజర్‌గా, ఎంటర్‌ప్రెన్యూర్‌గా, టీం లీడర్‌గా, ఆఫీసర్‌గా, లాయర్‌గా, డాక్టర్‌గా, విద్యార్థిగా, యూనియన్ లీడర్‌గా, కార్పొరేటర్‌గా, వాలంటరీ ఆర్గనైజేషన్ లీడర్‌గా ఉన్నతస్థాయికి ఎదగడానికి ఈ పబ్లిక్ స్పీకింగ్ కోర్స్ చాలా ఉపయోగపడుతుంది.

ఈ శిక్షణలో అభ్యర్థిని నేరుగా వేదికపైన మాట్లాడించి పొరపాట్లను సరిదిద్దుతాం. మీరు అత్యుత్తమ వక్తలుగా మారటానికి ఈ వర్క్‌షాప్‌నకు హాజరు కండి. శిక్షణ తెలుగు, ఇంగ్లిషు మాధ్యమంలో ఉంటుంది. అభ్యర్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వబడతాయి.

శిక్షణ స్థలం : ఈనాడు కాంపౌండ్, సోమాజీగూడ, ఆర్టీఏ ఆఫీసు ఎదురుగా, హైదరాబాద్.

ఫీజు : రూ. 6000/– (బ్యాచ్‌కు 30 మంది)

శిక్షణ కాలం: జనవరి 20, 21 తేదీలు (2 రోజులు)

సమయం: ఉదయం పది నుండి సాయంత్రం ఆరు గంటల వరకు. వివరాలకు 9100024089, 8008551049 నంబర్లలో సంప్రదించగలరు.

గమనిక: ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 56263579 కు SMS చేయండి. ఉదా: HYD2 PUBLIC SPEAKING B.SRINIVAS

Online payments: http://crm.eenadu.net/vk

ఫిబ్రవరి 18న కరాటే పోటీలు

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: వరంగల్ ఎల్బీనగర్ కాస్మో ఫంక్షన్ హాలులో వచ్చే నెల 18న కరాటే జాతీయ పోటీలు నిర్వహిస్తామని డ్రాగన్ స్కూల్ ఆఫ్ బ్యాండో కరాటే శిక్షకుడు ఎండీ మహబూబ్ అలీ బాబా ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ నుంచి కరాటేలో శిక్షణ పొందిన వారు హాజరవుతారని వివరించారు. టోర్నీ నిర్వహణలో లర్నర్స్ ల్యాండ్ విద్యా సంస్థల ఛైర్మన్ తాళ్ల మల్లేశం, త్రివి హైస్కూల్ రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, రామన్ హైస్కూల్ అశోక్, రంజిత్‌కుమార్ సహకరిస్తారని తెలిపారు. పోటీలను ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, ఎమ్మెల్యే కొండా సురేఖ దంపతులు ప్రారంభిస్తారని, బహుమతుల ప్రదానోత్సవానికి సినీనటుడు సుమన్ హాజరవుతారని వెల్లడించారు. పోటీల్లో కటా, టీం కటా, వెపన్స్ కటా, స్పారీ, 4 గ్రాండ్ ఛాంపియన్, ట్రోఫీ, క్యాష్ అవార్డులు ఉంటాయన్నారు.